



RNI : APBIL/2023/86665

# రాయల్ జర్నలిజం

ద్వి భాషా దినపత్రిక

ROYAL JOURNLISAM

గుంటూరు, సంపుటి : 02 సంచిక : 14 | శనివారం 1 - 2 - 2025 | చీఫ్-ఎడిటర్ : చల్లా శ్రీనివాసరావు | పేజీలు : 8 | వెల : రూ.2-00

GUNTUR VOL-02 ISSUE - 14 CHIEF EDITOR : CHALLA SRINIVASA RAO 1 SATURDAY FEBRUARY 2025 PAGES : 8 Rs :2-00


# బిసిలలో అన్ని కులాల వారికి రాజకీయాలు నేర్పించి, చట్టసభలో పదవులు ఇచ్చిన ఘనత స్వర్గీయ నందమూరి తారక రామారావుకే దక్కుతుంది

- ***బిసిలకు విద్యా, ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించిన ఘనత టిడిపి హయాంలోనే.***
- ***ఎన్డీఏ ప్రభుత్వం పనితీరును ప్రజల్లోకి తీసుకువెళ్లే బాధ్యతను బిసి వర్గాలు తీసుకోవాలి.***
- ***రానున్న కాలంలో ఎన్డీఏ ప్రభుత్వం బిసిలకు పెద్దపీట వెయ్యబోతుంది: రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ...***







పెనుగొండజనవరి 31 శుక్రవారం పెనుగొండ మండలం పెనుగొండ శ్రీ వాసవి కన్యకాపర మేశ్వరి ఆత్మార్పణం కార్యక్రమం అనంతరం తిరిగి వెళ్లుతూ స్థానిక వ్యవసాయ మార్కెటు యార్డు ఆవరణలో ఏర్పాటు చేసిన బిసివర్గాలు, పార్టీ నాయకులు, కార్యకర్తల సమావేశంలో ముఖ్యమంత్రి చంద్రబాబు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు మాట్లాడుతూ తెలుగుదేశం అంటేనే బిసిలు, బిసిలు అంటే తెలుగుదేశం పార్టీ అని, బిసి అన్ని కులాల వారికి రాజకీయాలు నేర్పించి, చట్టసభలో పదవులు ఇచ్చిన ఘనత నందమూరి తారక రామారావుకే దక్కుతుందిని అన్నారు. బిసిలకు విద్యా, ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించిన టిడిపి ప్రభుత్వం హయాంలోనే జరిగాయని తెలిపారు. ఎన్డీఏ ప్రభుత్వం ఘనతను ప్రజల్లోకి తీసుకెళ్లే బాధ్యతను బిసి వర్గాలు తీసుకోవాలని ముఖ్యమంత్రి కోరారు. రానున్న కాలంలో ఎన్డీఏ ప్రభుత్వం బిసిలకు పెద్దపీట వెయ్యబోతుందని, ఎన్డీయే కూటమికి అండగా నిలబడినందుకు శక్తి మేరకు న్యాయం చేస్తామని తెలిపారు. ప్రస్తుత చట్టసభలలో బిసిలకు తగినన్ని పదవులను ఇచ్చామని, భవిష్యత్తులో మరిన్ని పదవులు ఇచ్చుటకు చర్యలు తీసు కుంటా మన్నారు. గీత కులాల వారికి మద్యం షాపుల్లో 10 శాతం కేటాయిం చామని, రిజిస్ట్రేషన్ ఫీజులో 50 శాతం సబ్సిడీ అంది ంచమన్నారు. బిసిలు పది రూపాయలు పెట్టుబడి పెడితే, 20 రూపాయలు ఆదాయం రావాలని అనుకునే వ్యక్తిని నేను అన్నారు. దేవాలయాలలో నాయీ బ్రాహ్మణులకు నెల జీతం 10 వేలు రూపాయలు ఉండేదని, మా హాయాంలో 25 వేల రూపాయలకు పెంచామన్నారు. 2047 విజన్ తో ముందుకు వెళ్తున్నామని, రానున్న కాలంలో గీతకులాలను స్వర్ణ భవిష్యత్తు అందిస్తామన్నారు. ప్రభుత్వం బలంగా ఉంటే అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు ప్రజలు ఆశించిన స్థాయిలో చేయగలమని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అన్నారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి డాక్టరు నిమ్మల రామానాయుడు, శాసన సభ్యులు పితాని సత్యనారాయణ, ఆరిమిల్లి రాధాకృష్ణ, ఏపీఐఐసీ చైర్మన్ మంతెన రామరాజు, మాజీ శాసనసభ్యులు బండారు మాధవ నాయుడు, బిసికులాలు నాయకులు, టిడిపి నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.





## గన్నవరం టీడీపీ ఆఫీసుపై దాడి కేసు... సుప్రీంకోర్టులో వైసీపీ నేతలకు తీవ్ర నిరాశ



అమరావతి: గన్నవరం టీడీపీ ఆఫీసుపై దాడి కేసులో నిందితులుగా ఉన్న వైసీపీ నేతలకు సుప్రీంకోర్టులో తీవ్ర నిరాశ ఎదురైంది. హైకోర్టు ఉత్తర్వుల్లో జోక్యం చేసుకు నేందుకు సుప్రీంకోర్టు నిరాక రించింది. ఈ కేసులో వైసీపీ నేతలు గతంలో ముందస్తు బెయిల్ కోసం ఏపీ హైకోర్టును ఆశ్రయించారు. అయితే, కింది కోర్టుకు వెళ్లాలని ఆదేశిస్తూ, వారి బెయిల్ పిటిషన్లను హైకోర్టు కొట్టివేసింది. దాంతో, హైకోర్టు ఉత్తర్వులపై 33 మంది నిందితులు సుప్రీంకోర్టును ఆశ్రయించారు. వారి పిటిషన్లపై విచారణ చేపట్టిన సుప్రీం ధర్మాసనం... ఈ కేసులో జోక్యం చేసుకోలేమని స్పష్టం చేసింది. హైకోర్టు చెప్పినట్టే నిందితులు ట్రయల్ కోర్టుకు వెళ్లాలని అత్యున్నత న్యాయస్థానం సూచించింది. అయితే వైసీపీ నేతలకు కొద్ది మేరకు ఊరట కలిగిస్తూ... ట్రయల్ కోర్టుకు వెళ్లేందుకు రెండు వారాల గడువు ఇచ్చింది. రెండు వారాల వరకు తొందరపాటు చర్యలు తీసుకోవద్దని ప్రభుత్వాన్ని ఆదేశించింది. ఈ కేసు మెరిట్స్ లోకి తాము వెళ్లడం లేదని సుప్రీంకోర్టు న్యాయమూర్తి జస్టిస్ విక్రమ్ నాథ్ వెల్లడించారు. ఈ కేసులో మాజీ ఎమ్మెల్యే వల్లభనేని వంశీ అనుచరులను పోలీసులు అరెస్ట్ చేయడం తెలిసిందే. వంశీపైనా ఆరోపణలు ఉండడంతో ఆయన కూడా ముందస్తు బెయిల్ కోసం ప్రయత్నాలు చేస్తున్నారు. ఈ నేపథ్యంలో, సుప్రీంకోర్టు తీర్పు ప్రాధాన్యత సంతరించుకుంది.

## ఏపీలో మెగా డీఎస్సీపై లోకేష్ కీలక ప్రకటన..!

### నోటిఫికేషన్ ఎప్పుడంటే ?



అమరావతి: ఏపీలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే విడుదల చేస్తామన్న మెగా డీఎస్సీ నోటిఫికేషన్ కోసం అభ్యర్థులు ఆరు నెలలుగా ఎదురుచూస్తున్నారు. కొత్త సంవత్సరంలో టీచర్ల ఖాళీల భర్తీ కోసం దీన్ని విడుదల చేస్తామని ప్రభుత్వం ఇప్పటికే సంకేతాలు కూడా ఇచ్చింది. ఈ నేపథ్యంలో ఇవాళ మీడియాతో చిట్ చాట్ మాట్లాడిన విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ కీలక సంకేతం ఇచ్చారు. డీఎస్సీ నోటిఫికేషన్ ఎప్పుడో చెప్పేశారు.రాష్ట్రంలో ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ ముగియ గానే డీఎస్సీ నోటిఫికేషన్ విడుదల చేస్తామని మంత్రి నారా లోకేష్ వెల్లడించారు.మార్చిలో ప్రక్రియ ప్రారంభించి విద్యాసంవత్సరం ప్రారంభంలోనే టీచర్ల భర్తీ పూర్తి చేస్తామన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లోనూ, నవ్యాంధ్రలోనూ 80శాతంపైగా టీచర్ల నియామకం చేసింది టీడీపీ ప్రభుత్వమే అని గుర్తుచేసారు. ఉపాధ్యాయ సంఘాలతో నిత్యం సంప్రదింపులు జరుపుతూ ప్రజాస్వామ్య స్వేచ్ఛ కల్పిస్తున్నట్లు తెలిపారు. ప్రభుత్వం తీసుకునే ప్రతీ నిర్ణయంలోనూ టీచర్ల అభిప్రాయ సేకరణ ఉంటోందన్నారు.ప్రతీ శుక్రవారం కమిషనర్ ఉపాధ్యాయులకు వారి సమస్యలపై అందుబాటులో ఉంటున్నారని, తాను కూడా కలుస్తున్నానని మంత్రి నారా లోకేష్ వెల్లడించారు. టీచర్ల బదిలీ పారదర్శకంగా ఉండేందుకు ట్రాన్స్ఫర్ యాక్ట్ తీసుకొస్తున్నట్లు తెలిపారు.విద్యా వ్యవస్థ అంటే అనాలోచిత నిర్ణయాలు తీసుకునే వ్యవస్థ కాదని నిరూపిస్తున్నామన్నారు. అందులో భాగస్వామ్యులైన వారందరితో చర్చించాకే నిర్ణయం తీసుకుంటూ ప్రజాస్వామ్య విలువలు చాటుతున్నామని తెలిపారు.

## తీవ్ర భావోద్వేగానికి గురైన ఏపీ డీజీపీ ద్వారకా తిరుమలరావు

**ఘనంగా ద్వారకా తిరుమలరావు పదవీ విరమణ వీడ్కోలు**
**యూనిఫామ్ ఉండదంటేనే భావోద్వేగంగా ఉందన్న ద్వారకా తిరుమలరావు**
**సర్వీసులో అనేక సవాళ్లను చూశానని వ్యాఖ్య**



**అమరావతి:** ఆంధ్రప్రదేశ్ డీజీపీ ద్వారకా తిరుమలరావు పదవీ విరమణ వీడ్కోలు పరేడ్ ను ఘనంగా నిర్వహించారు.మంగళగిరిలోని ఆరో బెటాలియన్ మైదానంలో జరిగిన పరేడ్ కు రాష్ట్రంలోని ఐపీ ఎస్ అధికా రులందరూ హాజ ర య్యారు. ఈ సం దర్భంగా ద్వారకా తిరుమ లరావు పోలీసుల గౌరవ వందనం స్వీకరిం చారు. ఈ కార్యక్రమంలో ద్వారకా తిరు మలరావు ప్రసంగిస్తూ భావోద్వేగానికి గురయ్యారు. తన జీవితంలో ఇవి ఉద్వి గ్నభరిత క్షణాలు అని అన్నారు. ఇకపై యూ నిఫామ్ ఉండదంటేనే భావో ద్వేగంగా ఉందని చెప్పారు. సర్వీసులో చేరినప్పటి నుంచి అనేక సవాళ్లను చూశానని తెలి పారు. సంప్రదాయ పోలీసింగ్ నుంచి సాంకేతిక పోలీసింగ్ వైపు మారామని చెప్పారు. విపత్తుల సమయంలో పోలీసులు సాహసోపేతంగా పని చేశారని ప్రశంసించారు. ప్రభుత్వ సహకారం వల్లే పోలీసు వ్యవస్థను బలోపేతం చేశానని తెలిపారు. గంజాయి, చిన్నారులపై నేరాలు, సైబర్ క్రైమ్ విషయంలో చర్యలు చేపట్టామని వెల్లడించారు.నూతన డీజీపీ హరీశ్ కుమార్ గుప్తా మాట్లాడుతూ... పోలీసు శాఖపై ద్వారకా తిరుమలరావు చెరగని ముద్ర వేశారని ప్రశంసించారు. ప్రజల భద్రత కోసం అనేక సంస్కరణలు చేపట్టారని తెలిపారు. మత్తు పదార్థాల నియంత్రణ కోసం ఈగల్ టీమ్ ను ఏర్పాటు చేశారని చెప్పారు. రాష్ట్ర డీజీపీగా తన శక్తిమేర పని చేస్తానని తెలిపారు. సోషల్ మీడియాలో అనుచిత పోస్టులు పెట్టే వారిపై కఠినంగా వ్యవహరిస్తామని హెచ్చరించారు.

# ఫిబ్రవరి 1 నుండి ఫిబ్రవరి 28 వరకు 30 పోలీస్ యాక్ట్ అమలులో ఉంటుంది: బాపట్ల డిఎస్పీ రామాంజనేయులు



రాయల్ జర్నలిజం (బాపట్ల) జనవరి 31: కృష్ణ మరియు గుంటూరు జిల్లా గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల సందర్భంగా ఫిబ్రవరి 1 నుండి ఫిబ్రవరి 28 వరకు 30 పోలీస్ యాక్ట్ అమలు చేయటం జరుగుతుందని డిఎస్పీ రామాంజనేయులు అన్నారు. శుక్రవారం స్థానిక రూరల్ పోలీస్ స్టేషన్ లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశములో ఆయన మాట్లాడుతూ గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికలను దృష్టిలో ఉంచుకొని 30 పోలీస్ యాక్ట్ అమలు పరచానున్నామని ఫిబ్రవరి 1 నుండి ఫిబ్రవరి 28 వతేదీ వరకు బాపట్ల పట్టణ, రూరల్, చందోలు, కర్లపాలెం, వెదురుపల్లి, పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్న ప్రాంత ప్రజలు కృష్ణ మరియు గుంటూరు జిల్లా గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎలక్షన్ కోడ్ సందర్భంగా ఎవరైనా సభలు సమావేశాలు ర్యాలీలు నిషేధించడమైనదని, కావున ఎవ్వరు కుడా సభలు, సమావేశాలు, ర్యాలీలు నిర్వహించారాదని, ఎవరికైనా అత్యవసరం అయితే సంబంధిత పోలీసు అధికారి దగ్గరికి మూడు రోజులు ముందుగానే వారి అప్లికేషన్ సమర్పించవలసిందిగా కోరారు. ఈ కార్యక్రమములో సంబందిత అధికారు పాల్గొన్నారు.

# ఏపీ నూతన డీజీపీగా బాధ్యతలు చేపట్టిన హరీశ్ కుమార్ గుప్తా



అమరావతి: ఏపీ కొత్త డీజీపీగా హరీశ్ కుమార్ గుప్తా నేడు బాధ్యతలు స్వీకరించారు. ఇవాళ కుటుంబ సభ్యులతో కలిసి తన ఛాంబర్ లోకి ప్రవేశించిన ఆయన, లాంఛనంగా బాధ్యతలు చేపట్టారు. నూతన డీజీపీ హరీశ్ కుమార్ గుప్తాకు పోలీసు ఉన్నతాధికారులు శుభాకాంక్షలు తెలియజేశారు. కూటమి ప్రభుత్వం వచ్చాక సీనియర్ ఐపీఎస్ అధికారి ద్వారకా తిరుమలరావును డీజీపీగా నియమించింది. ఆయన పదవీకాలం నేటితో ముగిసింది. ఇవాళ ఆయనకు పోలీసు శాఖ ఘనంగా వీడ్కోలు పలికింది.

# ఇంటి పరిసరాలలో దోమలు పెరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలి

## బాపట్ల జిల్లా మలేరియా అధికారి గోపీనాథ్




బాపట్ల,జనవరి 31 ( రాయల్ జర్నలిజం) బాపట్ల ప ట్టణ పురపాలక సం ఘం వారి సం యుక్త కా ర్యా చరణ నిర్వహ ణలో భాగం గా బాపట్ల పట్టణ ంలోని సంజీవ్ గాంధీ కాలనీ పరి ధిలో ఉన్న టువంటి సచివాలయం, వివేకానం ద కాలనీ కి సంబంధించిన 14వ వార్డు హనుమంత్ నగర్ కాలనీ సందర్శి ంచి ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమంలో పాల్గొన్నారు. శుక్రవారం ప్రత్యేక పరిసరాల పరిశుభ్రత పారిశుద్యం, ఫ్రైడే ఫ్రైడే అనే జాతీయ కీటక జనతా వ్యాధులు నియంత్రణ కార్యక్రమంలో 14వ వార్డు నందు ప్రత్యేక పారిశుద్ధ్య పనులను నిర్వహిం చారు. కార్యక్రమాన్ని ఉద్దేశించి బాపట్ల మున్సిపల్ కమిషనర్ జి రఘునాథ రెడ్డి: మలేరియా అధికారి డాక్టర్ గోపీనాథ్ లు, మాట్లాడుతూ..ప్రతి శుక్రవారం ను ఫ్రైడే ని డ్రైడేగ పాటించవలెను, ఇంటి పరిసరాలలో, ఇంటి వెలు పుల వైపు న నీటి నిల్వలు లేకుండా దోమలు పెరగ కుండా జాగ్రత్తలు తీసు కోవాలి, దోమలు పెరిగే పరిసరాలను గుర్తించి ప్రదేశాలను ఎప్పటికప్పుడు తొలగించి దోమలు పెరగకుండా దోమ కాటుకు గురికాకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలి, జ్వరాల లక్షణాలు కనిపించిన వెంటనే నిర్లక్ష్యం చేయకుండా స్థానికంగా ఉన్న వైద్య ఆరోగ్య సిబ్బంది ఆరోగ్య కార్యకర్తలు ఆశా కార్యకర్తలను సంప్రదించి రక్త పరీక్షలు చేయించుకొని ఉచితంగా వైద్య సేవలు పొందవలసిందిగా ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో వైద్య ఆరోగ్య సిబ్బంది సబ్ యూనిట్ అధికారులు, హెల్త్ సూపర్వైజర్, కార్యకర్తలు ఆశా కార్యకర్తలు ,బాపట్ల మున్సిపాలిటీ సానిటరీ ఇన్స్పెక్టర్లు, శానిటరీ సెక్రటరీ లు, సానిటరీ మేస్త్రీలు, పారిశుధ్య కార్మికులు పాల్గొన్నారు.

# క్రీడల్లో గెలుపు, ఓటములు సహజం.. ఫలితాన్ని స్ఫూర్తిగా తీసుకుని ముందుకు వెళ్లాలి...




రాయల్ జర్నలిజం (బాపట్ల) జనవరి 31: బాపట్ల జిల్లా పోలీస్ వార్షిక స్పోర్ట్స్ అండ్ గేమ్స్ మీట్ ను జిల్లా ఎస్పీ తుషార్ డూడి ఐపీఎస్ ఆదేశాల మేరకు అడిషనల్ ఎస్పీ టి.పి.విఠలేశ్వర్ శుక్రవారం స్థానిక పోలీస్ పెరేడ్ మైదానంలో జెండా ఎగురవేసి ప్రారంభించారు. బాపట్ల, చీరాల, రేపల్లె సబ్ డివిజన్స్, ఆర్మ్డ్ రిజర్వ్ పోలీసు అధికారులు సిబ్బంది మార్చ్ పాస్ట్ నిర్వహించి అడిషనల్ ఎస్పీకి గౌరవవందనం సమర్పించారు. అనంతరం క్రీడాకారులతో స్పోర్ట్స్ మీట్ ప్రతిజ్ఞ చేయించి శాంతికి చిహ్నమైన తెలుపు కపోతములు ఎగురవేశారు, క్రీడా పోటీలు ప్రారంభానికి సూచికగా బెలూన్ లను ఎగురవేశారు. అడిషనల్ ఎస్పీ జెండా ఊపి పురుషుల 100 మీటరల్ల పరుగు పందేన్ని ప్రారంభించారు. ఈ సందర్భాన్ని ఉద్దేశించి అడిషనల్ ఎస్పీ మాట్లాడుతూ జిల్లాలో వార్షిక పోలీస్ గేమ్స్ అండ్ స్పోర్ట్స్ మీట్ ను జిల్లా ఎస్పీ తుషార్ డూడి ఆదేశాల మేరకు ప్రారంభించామన్నారు. ఈ రోజు నుండి ఫిబ్రవరి 2వ తేది వరకు 3 రోజుల పాటు క్రీడా పోటీలు నిర్వహించడం జరుగుతుందన్నారు. బాపట్ల, చీరాల, రేపల్లె సబ్ డివిజన్ ల పరిధిలో ఆర్మ్డ్ రిజర్వ్ విభాగంలో విధులు నిర్వహించే పోలీస్ అధికారులు, సిబ్బందిలలో పోటీలలో పాల్గొన్నా రన్నారు. వారిని 5 బృందాలుగా విభజించి పోటీలు నిర్వహించడం జరుగుతుందన్నారు. ప్రతి సంవత్సరం పోలీస్ శాఖలో స్పోర్ట్స్ మీట్ నిర్వహించడం జరుగుతుందన్నారు. పోలీస్ విధులు ఎంతో ఒత్తిడితో కూడుకుని ఉంటాయని ఆ ఒత్తిడిని అధికమించడానికి క్రీడలు ఎంతో తోడ్పడతాయన్నారు. క్రీడల్లో గెలుపు, ఓటములు సహజమని, ఫలితమేదైనా స్ఫూర్తిగా తీసుకుని ముందుకు వెళ్లాలని సూచించారు. ప్రతి ఒక్కరు క్రీడా స్ఫూర్తిని ప్రదర్శిస్తూ క్రీడాపోటీలలో పాల్గొనాలని సూచించారు. ఉత్తమ ప్రతిభ కనబరిచిన వారిని రాష్ట్రస్థాయిలో జరిగే స్పోర్ట్స్ మీట్ కు పంపడం జరుగుతుందన్నారు. పోలీసు అధికారులకు సిబ్బందికి నిర్వహించే పోటీలను గూర్చి వివరించారు. పురుషుల కోసం నిర్వహించు ఆటలు మరియు అథ్లెటిక్స్: వాలీ బాల్, కబడ్డీ, టగ్ ఆఫ్ వార్, క్రికెట్, షటిల్ బ్యాడ్మింటన్, లాన్ టెన్నిస్, 100 మీటర్ల, 200 మీటర్ల, 400 మీటర్ల, 800 మీటర్ల, 1500 మీటర్ల, 4 x 100 రిలే పరుగు పందెములు, లాంగ్ జంప్, హై జంప్, షాట్ పుట్ జావెలిన్ త్రో, డిస్కస్ త్రో లు అదేవిధముగా మహిళల కోసం నిర్వహించు ఆటలు మరియు అథ్లెటిక్స్: 100 మీటర్ల, 200 మీటర్ల, 400 మీటర్ల, 800 మీటర్ల, 4 x 100 రిలే పరుగు పందెములు, షాట్ పుట్, డిస్కస్ త్రో, జావెలిన్ త్రో, లాంగ్ జంప్, షటిల్ మరియు



బ్యాడ్మింటన్ పాటేలు జరుతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో చీరాల, బాపట్ల, సీసీఎస్ డిఎస్పీ లు మోయిన్, రామాంజనేయులు, శ్రీనివాసరావు, జగదీష్ నాయక్, ఏ.ఆర్ డిఎస్పీ పి.విజయసారది ఇతర పోలీస్ అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

# కాపు కులస్తుల ఆర్థిక పురోగతి సాధించడమే కాపు సేవాసంఘం లక్ష్యం



రాయల్ జర్నలిజం (బాపట్ల) జనవరి 31: కాపు సేవా సంఘం ఆధ్వర్యంలో కాపు కులానికి చెందిన పేద ఒంటరి మహిళలకు వారి ఆర్థిక పురోగతి కి అవసరమై వారి అభీష్టంమేరకు కుట్టు మిషన్లు, గ్రైండర్లు ఉచితంగా అందజేస్తున్నట్లు కాపు సేవా సంఘం అధ్యక్షులు ఇక్కుర్తి శ్రీనివాసరావు అన్నారు. అన్నం సతీష్ ప్రభాకర్ కాపు కళ్యాణ మండపంలో కాపు కులానికి చెందిన ఒంటరి 20 మంది ఒంటరి మహిళలకు గ్రైండర్లు, కుట్టు మిషన్లు శుక్రవారం అందజేశారు. ఈ సందర్భంగా కాపు సేవ సంఘం అధ్యక్షుడు ఇక్కుర్తి శ్రీనివాసరావు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం కాపు కులానికి చెందిన మహిళలకు అనేక రకాలుగా ఆర్థిక సహాయంతో పాటు, కుట్టు మిషన్లు, గ్రైండర్లు అందజేస్తున్నామని, ఒక సంవత్సరం అందజేసిన వారికి మరొక సంవత్సరం అందజేయమని తెలిపారు. ఎవరైతే ఒంటరి మహిళలు ఆర్థికంగా ఇబ్బంది పడుతున్నారో అటువంటి వారిని గుర్తించి కాపు సేవా సంఘం సహాయ సహకారాలు అందిస్తుందన్నారు. మాజీ ఎమ్మెల్సీ అన్నం సతీష్ ప్రభాకర్ సహకారంతో కాపు కులానికి చెంది విద్యనభ్యసిస్తున్న పేద విద్యార్థులకు ప్రతి సంవత్సరం లక్షల రూపాయల స్కాలర్షి ప్పులు అంది స్తున్నామని తెలిపారు. కేవలం కాపు కుల స్తులు ఆర్థికంగా ఇబ్బ ంది పడకుండా ఆర్థిక పురోగతి చెంది అభివృద్ధి చెందాలనే లక్ష్యంతో సహాయ సహకారాలు అంది స్తున్నామని, అంది స్తున్న పరికరాలను బయట ఎవరికి ఇవ్వకుండా,విక్రయాలు జరపకుండా చిన్నపాటి వ్యాపారాలు చేసు కుంటూ అభివృద్ధి చెందాలని కోరారు. ఈ కార్యక్రమంలో పర్వత రెడ్డి భాస్కరరావు, మారిశెట్టి రాఘవరావు, తులసి సాయి దాసు, లక్కాకుల వెంకట్రావు, కోటికల పూడి సురేష్, తోట రామాంజనేయులు, ఇమ్మడిశెట్టి శ్రీనివా సరావు, పాలెం సుబ్బారావు, ఇనపగో ళ్ల రంగారావు, గోపాలం వెంకటేశ్వర్లు తదితులు పాల్గొన్నారు.

# 374 మంది గిరిజనులకు భూ హక్కు పట్టాలు పంపిణీ చేసిన మంత్రి గొట్టిపాటి

**సీఎస్ఆర్ నిధులతో నిర్మించే ఎస్టీ కమ్యూనిటీ హాల్ కు శంకుస్థాపన**

**మేదరమెట్లలో 40 లక్షల నిధులతో నిర్మించిన రోడ్లు ప్రారంభించిన మంత్రి**

**గుండ్లకమ్మలో 6 లక్షల చేప పిల్లలు వదులుతాం**

**ఐదేళ్లలో అస్తవ్యస్తం చేశారు... ఏడు నెలల్లో ఎన్నో చేశాం: విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్**



అమరావతిఅద్దంకి,జనవరి 31 (రాయల్ జర్నలిజం) గత 20 ఏళ్లుగా ఎటువంటి హక్కులూ లేకుండా జీవిస్తున్న అద్దంకి నియోజకవర్గ పరిధిలోని మేదరమెట్ల గ్రామా నికి చెందిన 374 గిరిజన కుటుంబాలకు విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ భూ హక్కు పట్టాలను శుక్రవారం గ్రామంలో జరిగిన కార్యక్రమంలో పంపిణీ చేశారు. అదే విధంగా రూ.40 లక్షలతో నూతనంగా నిర్మాణం పూర్తి చేసుకున్న సీసీ రోడ్లను ఈ సందర్భంగా మంత్రి ప్రారంభించారు. మరో రూ.40 లక్షల నిధులతో రోడ్ల నిర్మాణానికి శంకుస్థాపనలు చేశారు. దీనితో పాటు మేదరమెట్ల ఎస్టీ కాలనీలో సింథైడ్ ఫ్యాక్టరీ వారి సీఎస్ఆర్ నిధులతో నిర్మించనున్న కమ్యూనిటీ హాల్ కు మంత్రి గొట్టిపాటి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నిక ల ప్రచార సమయంలో ఇచ్చిన హామీ మేరకు రోడ్లు, డ్రైనేజీ వ్యవస్థను బాగు చేయడంతో పాటు తాగునీటి సమస్యనూ తీర్చుతున్నామని తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఆధ్వర్యంలోని కూటమి ప్రభుత్వం ఏర్పడిన ఏడు నెలల కాలంలో ఇటువంటి అభివృద్ధి ఎంతో చేశామని చెప్పిన గొట్టిపాటి..., గత ఐదేళ్ల వైసీపీ పాలనలో రాష్ట్రాన్ని అస్తవ్యస్తం చేసి అభివృద్ధిని భ్రష్టు పట్టించారని ఎద్దేవా చేశారు. ఎస్టీ కాలనీలను కూడా పూర్తి స్థాయిలో అభివృద్ధి చేస్తామని చెప్పిన మంత్రి... మేదరమెట్ల ఎస్టీ కాలనీలో ఇప్పటికే 180 కొత్త కరెంటు స్థంబాలను ఏర్పాటు చేశామని చెప్పారు. ఎస్టీ కాలనీలోని అన్ని కుటుంబాలకూ విద్యుత్ అందిస్తామని ఆయన స్పష్టం చేశారు.

**గ్రామాల్లోనూ సీసీ కెమెరాల రక్షణ...**

పట్టణాలకు పోటీగా గ్రామాలనూ అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడానికి ప్రణాళికలు రూపొం దిస్తునా ్నమని చెప్పిన మంత్రి గొట్టిపాటి.., మేదరమెట్ల గ్రామం లోనూ త్వరలోనే 30 సీసీ టీవీ కెమెరాలను ఏర్పాటు చేసి రక్షణ చర్యలు చేపడుతున్నట్లు వెల్లడిం చారు. అదే





విధంగా గుండ్లకమ్మ ప్రాజెక్టు గేట్లను విరగొ ట్టిన గత వైసీపీ ప్రభుత్వ నాయకులు.. ఇసుక దోపిడీ చేశారని విమర్శించారు. గుండ్లకమ్మ గేట్లను బాగు చేయించి... అందులో సుమారు 6 లక్షల చేప పిల్లలను వదులుతు న్నామన్నారు. గుండ్లకమ్మను నాశనం చేయడంతో చేపల వేట ఆధారంగా జీవించే కొన్ని కుటుంబాలు... గత ఐదేళ్లుగా ఈ ప్రాంతాన్ని విడిచి వలస పోవడం తనను బాధకు గురి చేసిందని మంత్రి భావోద్వేగానికి గురయ్యారు. మేదరమెట్ల గ్రామస్తులు తనకు రికార్డ్ స్థాయి మెజారిటీ ఇచ్చారని... ఎన్నడూ దానిని మరచిపోలేనని తెలిపారు. ఇచ్చిన మాట ప్రకారం దశలవారీగా అభివృద్ధి కార్యక్రమాలను పూర్తి చేస్తామని మంత్రి గొట్టిపాటి ఈ సందర్భంగా హామీ ఇచ్చారు. కార్యక్రమంలో రెవిన్యూ, విద్యుత్ శాఖలతో పాటు వివిధ శాఖల అధికారులు, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

రాయల్ జర్నలిజం
ROYAL JOURNLISAM

# ప్లాస్టిక్ నిషేధ ఉత్తర్వులు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు

## కమిషనర్ రామచంద్ర రెడ్డి




భీమవరం(రాయల్ జర్నలిజం)జనవరి 31 : ప్లాస్టిక్ నిషేధ ప్రభుత్వ ఉత్తర్వులు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తప్పవని, ఫిబ్రవరి 1 నుంచి నిబంధనలు అమల్లోకి వస్తాయని మున్సిపల్ కమిషనర్ కె రామచంద్ర రెడ్డి అన్నారు. శ్రీవిజ్ఞానవేదిక, పురపాలక సంఘం ఆధ్వర్యంలో ప్లాస్టిక్ నిషేధంపై అవగాహనా, హొటల్స్ కు స్టిల్స్ సామాగ్రిని అందించారు. మున్సిపల్ కమిషనర్ రామచంద్ర రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ అధికారులతోపాటు స్వచ్ఛంద సంస్థల సభ్యులు కూడా ప్లాస్టిక్ నిషేధ అమలపై తీవ్ర ప్రయత్నాలు చేస్తున్నారని, ఆ ప్రయత్నాల్లో ప్రతి హొటల్స్ లో అవగాహనా కోసం స్టీల్ సామాగ్రి ని ఉచితంగా అందించడం గొప్ప విశేషమని అన్నారు. నిర్వాహకులు చెరుకువాడ రంగసాయి మాట్లాడుతూ సర్ సివి రామన్ స్కూల్ కరస్పాండెంట్ రావణం వేణుగోపాలరావు సహకారంతో 6 హొటల్స్ కు స్టీల్ సామాగ్రిని అందించామని తెలిపారు. కార్యక్రమంలో మున్సిపల్ అసిస్టెంట్ కమిషనర్ సిహెచ్ వెంకటేశ్వరరావు, స్కూల్ ప్రిన్సిపాల్ పెండ్యాల సరితా, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

# కాకినాడ సిటీ రూరల్ లో ఎన్నికల కోడ్ అమలు చేయాలి..

## పొలిటికల్ ఫ్లెక్సీలు తొలగించాలి పౌరసంక్షేమసంఘం

కాకినాడ (రాయల్ జర్నలిజం)జనవరి 31 :ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ అమలు లోకి వచ్చి 2రోజులవుతున్నా కాకినాడ సిటీ రూరల్ నియోజ క వర్గాల్లో పొలిటికల్ ఫ్లెక్సీలు ఎక్కడికక్కడ బడి గుడి తేడా లేకుండా నిండి పోయివున్నాయని వాటిని తొలగింపజేసేఅధికారులు కరువయ్యారని పౌర సంక్షేమ సంఘం పేర్కొంది. దేవాలయాలు విగ్రహాలు ఐలాండ్ లు వీధి జంక్షన్లు క్రాస్ రోడ్స్ కార్నర్స్ మలుపుల్లో విద్యుత్ స్తంభాలు మున్నగు వాటన్నింటా ప్రమాద కరంగా ఫ్లెక్స్ ఫ్రేమ్ లు ప్రధాన కూడళ్ల లో కటౌట్లు డివైడర్స్ పై పోస్టర్లు విపరీతంగా ఉన్నా యన్నారు. ఎన్నికల కోడ్ నియమా లు ఉల్లంఘించే వారిపై నిబంధనలు అమలు చేయని అధికారులపై ఎన్నికల కమీషన్ కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. జిల్లా కలెక్టర్ ప్రకటించిన ఫ్రీ ఫ్లెక్స్ సిటీ ఉత్తర్వులు పాటించడం లేదన్నారు. కలెక్టర్ కార్యాలయ ప్రాంగణంలోనే రాజకీయ సమావేశాల తీరులో అధికారులే ఫ్లెక్స్ బోర్డులు కట్టి ఉల్లంఘనకు పాల్పడు తున్నారన్నారు. ఇటీవల జరిగిన జీజీహెచ్ కమిటీ సమావేశంలో ఆసుపత్రి అధికారులు ఇటువంటి అనుచిత ధోరణికి పాల్పడ్డారన్నారు. దేవాలయాల వద్ద ప్రభుత్వ పాఠశాలల వద్ద ఫ్లెక్సీలు నిలిపే బ్యానర్లు కట్టే చర్యలను పూర్తిగా నిషేధించాల న్నారు. అనుమతులు లేని ఫ్లెక్సీలు కట్టిన వారిపై.. కట్టించిన వారిపైనా కేసులు నమోదు చేసి వెయ్యి రూపాయల జరిమానా వసూలు చేసే నిబంధ నలను ప్రవేశపెట్టాలని డిమాండ్ చేశారు. మార్చి మొదటి వారం వరకు ఎన్నికల కోడ్ అమలులో వున్నందున ఫ్రీ ఫ్లెక్స్ నిర్వహణకు అధికారులు బాధ్యతా యుతంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. తొలగించిన ఫ్లెక్స్ చెత్తను సినిమా రోడ్ లోని కార్పొరేషన్ కార్యాలయం ఆవరణ లో చేర్చడం వలన డంపింగ్ యార్డ్ గా మారిందన్నారు. క్లీన్ అండ్ గ్రీన్ నిర్వహణ చేపట్టాలని పౌర సంఘం కన్వీనర్ సామాజిక వేత్త దూసర్లపూడి రమణ రాజు కోరారు.

# జర్నలిస్ట్ షేక్ సలీం మరణం వెనుక ఉన్న చీకటి కోణాలను వెలికి తీయాలి



కాకినాడ (రాయల్ జర్నలిజం) జనవరి 31 :మరణానికి కొన్ని రోజుల ముందే షేక్ సలీం కి చెందిన ఆస్తులు,అన్ని వ్యాపార సంస్థలు ఇతరులకు బదుల యింపు పై పూర్తి విచారణ పోలీసులు చేపట్టాలి..జర్నలిస్ట్ సంఘం నాయకుడిగా, ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలలో మంచి పేరు ప్రఖ్యాతలను షేక్ సలీం సొంతం చేసుకున్నారు. కొన్ని సంవత్సరాలుగా మెడ్రాస్ కాఫీ పేరుతో నగరంలో వ్యాపార లావా దేవీలు ప్రారంభిం చారు.బ్యూటీ పార్లర్ , ప్రభుత్వ హస్టల్ వద్ద హొటల్ లాంటి వ్రాపారాలు ప్రారంబించారు.ఈ సందర్భంలో ఒక మహిళతో దగ్గరగా సంబంధాలు ఏర్పడినట్లుగా కుటుంబ సభ్యుల ద్వారా తెలుస్తోంది. ఈ క్రమంలో వ్యాపార సంస్థలు ఒక్కొక్కటిగా యాజమాన్య హక్కులు మారడం, ఆస్తి వేరేవారి పేరుకి బదిలైంపు చేయడం లాంటి కారణాలపై గౌరవ నూతన కాకినాడ జిల్లా ఎస్పీ బిందు మాధవ్ పూర్తిస్థాయిలో విచారణ చేపట్టాలని కోరుతున్నాం. ఈనెల 9వ తేదీన సామర్లకోట గోదావరి కెనాల్ లో సలీం దూకి నట్లు ప్రత్యక్ష సాక్షి చెబుతున్నారట. ఏది ఏమైనా సీనియర్ జర్నలిస్ట్ షేక్ సలీం మృతి పట్ల వారి కుటుంబ సభ్యులకు తీవ్ర సంతాపం వ్యక్తం చేస్తూ...సలీం మరణం వెనుక ఉన్న చీకటి కోణాలను చేదించి వాస్తవాలను వెలుగులోకి తీసుకు రావలసిందిగా కోరుతున్నాము.

# ఎన్నడూ లేని భూకబ్జా సంస్కృతి తీసుకురావద్దు... మాజీ శాసనసభ్యులు చిర్ల జగ్గిరెడ్డి

## ఇసుక , మట్టితో పాటు భూ కబ్జా కూడా ప్రారంభించిన స్థానిక నాయకులు.... జగ్గిరెడ్డి






రావులపాడు (రాయల్ జర్నలిజం)జనవరి 31 :జంక్షన్ వద్ద ఉన్న మేడపాటి శ్రీనివాస రెడ్డి గారి సైట్ ని మండపేట నుంచి కొంతమంది రౌడీలు కబ్జా చేసి ఆ సైట్లో గత నాలుగు రోజులగా ఉంటున్నారు అన్న విషయం తెలుసుకుని మాజీ శాసనసభ్యులు చిర్ల జగ్గిరెడ్డి గారు ఈరోజు కొత్తపేట నియోజకవర్గ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు మరియు కార్యకర్తలతో కలిసి ఆ సైట్ దగ్గరికి వెళ్లి కబ్జా చేయడానికి ఆ రౌడీలు వేసిన టెంట్లు మరియు గ్రీన్ మ్యాట్లు అన్ని తొలగించారు.. అక్కడికి వచ్చిన పోలీసు అధికారులతో ఆయన మాట్లాడి కోర్టులో ఉన్న సివిల్ కేసులో పోలీసులు జోక్యం చేసుకోవడం తప్పు అని చెప్పారు.. అలాగే అక్కడి నుంచి నడుచుకుంటూ రావులపాలెం పోలీస్ స్టేషన్ వద్దకు వెళ్లి పోలీసు అధికారులకు వినతిపత్రం అందజేసారు.. అనంతరం రావులపాలెం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జరిగిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ రావులపాలెంలో ఎన్నడూ ఈ సంస్కృతి లేదు ఈ సంస్కృతిని ప్రోత్సహించే వారు ఎవరైనా సరే వారి మీద తగు చర్యలు తీసుకోవాల్సిందిగా కోరారు. అలాగే సూపర్ సిక్స్ అనేది ఒక బూటక అబద్ధమని అధికారంలోకి రావడానికి చంద్రబాబు నాయుడు వేసిన పన్నాగంలో భాగమే ఈ సూపర్ సిక్స్ అన్నారు.. కావున ప్రజలందరి తరపున వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఎప్పుడు అండదండలు గానే ఉంటుంది అలాగే ప్రతి పథకం పేదవాడి వరకు అందేందుకు మా పార్టీ కృషి చేస్తుంది అన్నారు.. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు చిర్ల అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు..

# జి.ఒ ప్రకారం కలెక్టరేట్‌ను మార్కెట్ యార్డులో శాశ్వతంగా ఏర్పాటు చేయాలి

## రౌండ్ టేబుల్ సమావేశం డిమాండ్



భీమవరం (రాయల్ జర్నలిజం)జనవరి 31 :కలెక్టరేట్ స్థల మార్పు పై వస్తున్న వార్తలపై స్పందిస్తూ రాజకీపార్టీలు, ప్రజాసంఘాలు, మేధావులు, ఆద్వర్యంలో రౌండ్‌టేబుల్ సమావేవం చాంబర్ ఆఫ్ కామర్స్ భవనంలో సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి జె.ఎన్.వి గోపాలన్ అధ్యక్షతన జరిగింది. ఈ రౌండ్ టేబుల్ సమావేశంలో వారివారి అభిప్రాయాలను వ్యక్తపర్చారు. గోపాలన్ మాట్లాడుతూ బిజెపిని మినహా అన్ని రాజకీయ పార్టీలను, ప్రజాసంఘాలను ఈ రౌండ్‌టేబుల్ సమావేశానికి పిలిచామన్నారు. జనసేన,టిడిపిలు తప్ప మిగిలినపార్టీలు ప్రజాసంఘాలన్ని హాజరయ్యారన్నారు. పరిపాలనా సౌలభ్యంకోసం ప్రభత్వం జిల్లాను రెండు జిల్లాలుగా ఏర్పాటు చేసి తాత్కాలికంగా కలెక్టరేట్‌ను ప్రకృతి ఆశ్రమం వద్ద ఏర్పాటు చేసింది. అప్పుడు ఉన్న పరిస్థితుల రీత్యా ప్రజలకు ఇబ్బందైనా తాత్కాలికం కాబట్టి ఎవ్వరం దాన్ని వ్యతిరేకించలేదు. కలెక్టరేట్‌ను శాస్వతంగా నిర్మించేందుకు అందరికి అందుబాటులో ఉండేవిధంగా మార్కెట్ యార్డులో ఏర్పాటుకు జి.ఒ విడుదల చేసింది దాన్ని ప్రజంతా స్వాగతించారు. అందురికి అందుబాటులో ఉంటందని అభిప్రయాపడ్డాం. కాని ఇప్పుడు ఆ జి.ఒ రద్దయినట్లుగా ఎక్కడో భీమవరం పట్టణానికి దూరంగా ప్రజలకు అందుబాటులో లేని చోట మారుస్తున్నట్లు వస్తున్న వార్తలు ప్రజలకు ఆందోళన కల్గిస్తున్నాయి. వస్తున్న వార్తలపై జిల్లాకలెక్టరు గాని, స్థానిక ఎం.ఎల్.ఎ గాని వస్తున్న వార్తలు వాస్తవాలు కాదు వాటిని నమ్మకండి అనిగాని నోరు మెదపడంలేదంటే దీనిపై వెంటనే స్పందించాలన్నారు. ప్రజలందరికీ అందుబాటులో ఉండేవిధంగా అన్ని శాఖలతో సహా కలెక్టరేట్‌ను మార్కెట్ యార్డులో శాస్వతంగా నిర్మించాలి లేకుంటే అన్ని రాజకీయపార్టీలు, ప్రజాసం ఘాలు, మేధావులు, విద్యావంతులు, ప్రజానీకాన్నంతటినీ ఏకం చేసి ఆందోళ చేస్తామన్నారు.వైసిపి పార్టీ జిల్లా అధ్యక్షులు కామన నాగేశ్వరరావు మాట్లాడుతూ కలెక్టరేట్ మారుస్తున్నట్లు ఏద్కెతే వార్తలు వస్తున్నావయో వాటి వెనుకు రాజకీయ జోక్యం కనబడుతోందన్నారు. కలెక్టరేట్ అంటే విశాల భవనాలు,దానికితోడు జిల్లా ప్రజానీకం అంటికి అందుబాటులో ఉండే విధంగా మార్కెట్ యార్డులో శాస్వతంగా ఏర్పాటు చేయాలన్నారు. అంతేకాని ప్రభుత్వం మారినపుడల్లా



వారి స్వప్రయోజనాలకోంస కలెక్టరేట్‌ని మారుస్తారా అని ప్రశ్నించారు. ఈ విషయం స్థానిక ఎం.ఎల్.ఎ గార్కి తెలిసి జరుగుతుంతా తెలియకుండా ఆయన ప్రమేయం లేకుండా జరుగుతుందా అని ప్రశ్నించారు. కలెక్టరేట్ భీమవరం పట్టణంలో మార్కెట్ యార్డులో శాస్వతంగా నిర్మించాలి లేని పక్షంలో అఖిలపక్షకంతో పాటు మేముకూడా పోరాటంలో సిద్ధంగా ఉన్నామన్నారు. ఐక్య కార్యాచరణలో బాగమౌతామన్నారు.సిపిఐ జిల్లా కార్యదర్శి కోనాల భీమారావు మాట్లాడుతూ ఇంత రహస్యంగా ఎవరికీ చెప్పకుండా ఎక్కడో స్థలం కేటాయించి ఎందుకు మార్చాలనుకుంటున్నారో వెంటనే చెప్పాలని డిమాండ్ చేశారు. వస్తున్న వార్తలపై ప్రజలు ఆందోళన చెంతున్నారు. అధికారులు, ప్రజా ప్రతినిధలు స్పందించాలన్నారు. భీమవరం పట్టణంలో కాకుండా ఎక్కడో కలెక్టరేట్ నిర్మిస్తాం అంటే ఊరుకోం ఐక్య కార్యాచరణలో సిపిఐ భాగస్వామ్యం అవుతందన్నారు. కాంగ్రెస్‌పార్టీ డిసిసి స్రిడిరట్ పాతపాటి హరికుమార్‌రాజు మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో ప్రజలందిరి అవసరాలు తీర్చాలి, ప్రజల మేలుకోరాలి అధికారంలోకి రాకముందు ప్రజలను నమ్మించి అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజలపక్షాన లేకుండా వారి స్వంత ప్రయోజనాలకోసం పనిచేసుకుంటున్నారన్నారు. భీమవరం పట్టణానికి దూరంగా కలెక్టరేట్‌మార్చే ఆలోచన ఏద్కెతే ఉందో దానికి మేము వ్యతిరేకిస్తున్నాం రౌండ్‌టేబుల్ తీసుకున్న నిర్ణయానికి కట్టుబడి ఉంటాం ఐక్యకార్యాచరణలో పాల్గొంటాం అన్నారు. దీనితోపాటు జిల్లా అభివృద్ధికి, జిల్లాలో నిరుద్యోగాన్ని తొలగించేందుకు ఈ అకిలపక్షకం కృషి చేసే విదంగా దీని అనంతరం ఒక కార్యాచరణ రూపొందించాలని కోరారు.మాజి ఎం.ఎల్.ఎ, ఆలిండియా లాయర్స్ అసోషియేషన్ నాయకులు దిగుపాటి రాజగోపాల్ మాట్లాడుతూ ఇది ఒక పిచ్చి తుగ్లక్‌పని అన్నారు. మార్కెట్ యార్డులో కలెక్టరేట్ ఏర్పాటు చేయడం అన్నది అన్ని విధాల మంచిది జిల్లాలోని అన్ని ప్రాంతాలనుండి వచ్చే ప్రజలకు అనుకూలమైనది, ట్రాపిక్ సమస్యలేకుండా ఉండే ప్రాంతం ఈ విషయాలు ఆలోచించికుండా కొంతమంది స్వప్రయోనం కోసం కలెక్టరేట్‌ని ఎక్కడకో తీసుకెల్లడం ఏమిటన్నారు.ఈ రౌండ్ టేబుల్ సమావేశంలో పాల్గొన్న పార్వర్డ్‌బ్లాక్ జిల్లా నాయకులు లంకా కృష్ణమూర్తి, మాట్లాడుతూ అఖిలపక్షకంతో స్థానిక ఎం.ఎల్.ఎకు ఈ విషయంపై వినతిపత్రం అందించాలని దీనిపై స్థానిక ఎం.ఎల్.ఎ వైకరేంటి అనేది తెలుసుకోవాలన్నారు. ఎం.సిపిఐయు జిల్లాకార్యదర్శి కొల్లుబత్తుల మహంకాలి,ఐ.ఎన్.సి నాయకులు కాకర రాజశేఖర్, కొర్ర శ్రీనివాస యాదవ్, సిపిఐ టౌన్ సెక్రటరీ చెల్లబోయిన రంగారావు, సిపిఎం పార్టీ భీమవరం టౌన్ కార్యదర్శి బి.వాసుదేవరావు, ప్రజాసంఘాల నుండి జక్కంశెట్టి సత్యనారాయణ, బేతు కృష్ణారావు,



జి.రాజకుమార్, చిన్ని బాబూరావు, చెల్లబోయిన వెంకటేశ్వరరావు, డి.నాగేశ్వరరావు, బండారు వెంకటేశ్వర్లు, బళ్ల చినవీరబద్రం పాల్గొని మాట్లాడుతూ అఖిలపక్షం ఆద్వర్యంలో ఐక్య కార్యాచరణ పోరాటానికి కలసి వస్తాం అన్నారు.

# కాకినాడ ఐడిఏ ఆధ్వర్యంలో" సర్వైకల్ కేన్సర్ " పైన అవగాహన సదస్సు



కాకినాడ (రాయల్ జర్నలిజం)జనవరి 31 :స్థానిక ఎన్ ఎఫ్ సి ఎల్ రోడ్డు వద్ద ఉన్న ఆత్మీయ ఆసుపత్రి లో కాకినాడ ఐడిఏ మరియు ఆదిత్య విద్యాసంస్థల ఎన్ ఎస్ ఎస్ యూనిట్ ఆధ్వర్యాన ప్రముఖ స్త్రీల వ్యాధుల వైద్య నిపుణురాలు డా అడబాల మాధవి సర్వైకల్ కేన్సర్ పైన అవగాహన కల్పించారు. డా మాధవి మాట్లాడుతూ"సర్విక్స్ గర్భాశయ క్యాన్సర్ అనేది గర్భాశయంలోని సర్విక్స్ భాగంలో ఏర్పడ్డ కేన్సర్ అని, సర్విక్స్ అంటే గర్భాశయ దిగువ భాగం అని, ఇది గర్భాశయాన్ని, యోనితో అనుసంధానించుతుందని90% పైగా సర్విక్స్ గర్భాశయ క్యాన్సర్ కేసులకు మానవ పాపిల్లోమావైరస్ సంక్రమణ ఎచ్ పి వి ద్వారా కారణమవుతుంది అని తెలిపారు.అయితే, ఎచ్ పి వి సంక్రమణలు ఉన్న అంత మందికి గర్భాశయ క్యాన్సర్ అభివృద్ధి చెందదని ఇతర ప్రమాద కారకాలలో ధూమపానం, బలహీనమైన రోగనిరోధక వ్యవస్థ, గర్భ నియంత్రణ మాత్రలు, చిన్న వయస్సులోనే లైంగిక సంబంధం ప్రారంభించడం, చాలా మంది లైంగిక భాగస్వాములను కలిగి ఉండటం వంటివి ఉన్నాయని, రోగనిర్ధారణ సాధారణంగా గర్భాశయ పరీక్ష, తరువాత బయాప్సీ (పాప్ స్మియర్ )ద్వారా నిర్ధారించబడుతుందని అన్నారు. క్యాన్సర్ వ్యాపించిందో లేదో తెలుసుకోవడానికి మెడికల్ ఇమేజింగ్ చేస్తారని అన్నారు హెచ్.పి.వి. టీకాలు అధిక-ప్రమాదకర వైరస్ల కుటుంబానికి చెందిన రెండు నుండి ఏడు వైరస్ల వరకు రక్షిస్తాయని,20 సంవత్సరాల వయస్సు లోపు పిల్లల కు ఈ హెచ్ పి వి టీకా వేయించడం వలన90% సర్విక్స్ గర్భాశయ క్యాన్సర్లను నివారించవచ్చు అని అన్నారు.ఈ కార్యక్రమానికి కాకినాడ ఐడిఏ డబల్ యూ డి ఎచ్ కన్వీనర్ డా దీప అధ్యక్షత వహించారు. అనంతరం కాకినాడ ఐడిఏ సభ్యులు డా అడబాల మాధవి ని ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమం లో కాకినాడ ఐడిఏ అధ్యక్షులు డా వి వి రావు, కార్యదర్శి డా అడ్డాల సత్యనారాయణ, సి డి ఇ కన్వీనర్ డా సిరాజ్, సి డి హెచ్ కన్వీనర్ ,డా శ్రీవల్లి,డా నిరోష, డా అమరదీప్తి, డా నాగేంద్ర, డా ప్రతిభ, డా భాగ్య శ్రీలక్ష్మి ,డా కైవల్య, డా శాంతి, డా దొరబాబు, తేజేశ్వరరావు, శ్రీకళ్యాణ్, తదితరులు పాల్గొన్నారు.

# చంద్రబాబు సర్కార్ లోనూ జగన్ హవా..! సాక్ష్యాలివిగో..!



అమరావతి : ఏపీలో చంద్రబాబు, జగన్ గురించి మాట్లాడుకోవాల్సి వస్తే రాజకీయంగా బద్ధ శత్రువులు అని అంతా అనుకుంటుంటారు. కానీ వీరి ప్రభుత్వాల్లో వారికి తెలుసో, తెలియకో పరస్పరం సహకరించుకున్న సందర్భాలు కూడా ఎన్నో కనిపిస్తాయి. గతంలో మద్యం టెండర్లు, షాపుల విషయంలో ఇలాంటి విమర్శలే అధికార, విపక్ష పార్టీల మధ్య వినిపించేవి. అలాగే లీజుల విషయంలోనూ ఇలాంటి సీన్లే కనిపించేవి. ఇప్పుడు అలాంటి పరిణామాల్లో తిరిగి చంద్రబాబు సర్కార్లో కనిపిస్తున్నాయి.కడప జిల్లా అంటేనే వైఎస్ కుటుంబానికి పెట్టని కోట. రాష్ట్రంలో అధికారంలో ఎవరున్నా కడప జిల్లాల్లో హవా మాత్రం వైఎస్ కుటుంబీకులదే ఉంటుంది. దశాబ్దాలుగా వారు పాతుకుపోయిన తీరు అలాంటిది. అలాంటి కడప జిల్లాలో ఇప్పుడు చంద్రబాబు అధికారంలో ఉన్నా టీడీపీ నేతలు మాత్రం వైఎస్ కుటుంబానికి జీ హుజూర్ అంటున్నారు. జిల్లాలో ఈసారి ఎన్నికల్లో వైఎస్ కుటుంబ హవాకూ, వైసీపీ హవాకూ చెక్ పెట్టేశామని సంబర పడుతున్న చంద్రబాబుకు ఇది షాకింగ్ పరిణామమే.తాజాగా వైఎస్ కుటుంబానికి చెందిన వెంకటరెడ్డికి బైరెటీస్ గనుల అనుమతులు సంక్రాంతి సందర్భంగా సెలవుల్ని కూడా పట్టించుకోకుండా అధికారులు మంజూరు చేసేశారు. దీంతో మీడియాలో వార్తలు వచ్చాయి. ఇది చూసిన ప్రభుత్వం కళ్లు తెరిచి ఇప్పుడు వాటిపై చర్యలు తీసుకుంటోంది. ఆ అనుమతుల్ని రద్దు చేస్తోంది. దీని గురించి జనం ఆరా తీసే లోపే ఇలాంటిదే మరో ఘటన కనిపించింది. దాన్ని తవ్వుతుంటే ఇంకొన్ని కనిపించే పరిస్థితులు ఉన్నాయి. ఫైనల్ గా కూటమి పెద్దలకు షాకులు తప్పడం లేదు.ఈసారి జగన్ చిన్నాన్న వరుసయ్యే మాజీఆర్టీసీ ఛైర్మన్ అబ్బిరెడ్డి గారి మల్లిఖార్జునరెడ్డికి తాజాగా వరుసగా క్వార్ట్జ్ లీజులు మంజూరు కావడం కలకలం రేపుతోంది. గత ప్రభుత్వంలో తమ హవాతో ఈ-వేలంలో ఏకపక్షంగా లీజులు దక్కించుకున్న వీరికే ఇప్పుడు వాటిని కట్టబెడుతూ అధికారులు ఫైళ్లపై సంతకాలు చేసేస్తున్నారు. ఇలా వైఎస్సార్ జిల్లాతో పాటు అనంతపురం జిల్లాలోనూ లీజుల్ని వైఎస్ కుటుంబీకులు దక్కించుకోవడం, అధికారులు ఉత్తర్వులు ఇచ్చేస్తుండటంతో సీఎం చంద్రబాబుకే ఏం చేయాలో తోచని పరిస్థితి ఎదురవుతోంది.

## బంగారు గనిలో ఘోర ప్రమాదం.. 10 మంది మృతి



న్యూఢిల్లీ : పశ్చిమాఫ్రికా దేశమైన మాలిలో ఘోర ప్రమాదం సంభవించింది. మాలిలోని కౌలికోరో ప్రాంతంలో ఉన్న బంగారు గనిలో కొండచరియలు విరిగిపడడంతో 10 మంది మృతి చెందారు. పలువురి ఆచూకీ ఇంకా తెలియరాలేదు. బుధవారం ఈ ఘటన జరిగిందని అక్కడి గవర్నర్ కల్నల్ లామైన్ కపోరో సనొగో వెల్లడించారు. బంగారం వెతుకులాటకు వెళ్లి వారంతా శిథిలాల కింద చిక్కుకుపోయారని పేర్కొన్నారు. మృతుల్లో ఎక్కువ మంది మహిళలే ఉన్నారు. గనిలోకి ఒక్కసారిగా బురద నీరు ప్రవేశించి వారిని చుట్టిముట్టింది. మరికొంతమంది శిథిలాల కింద చిక్కుకునిపోయారని, వారిని రక్షించేందుకు రెస్క్యూ ఆపరేషన్ కొనసాగుతోందని గవర్నర్ తెలిపారు. ఈ ఘటనలో మృతుల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉందని, గల్లంతైన వారి కోసం గాలింపు చర్యలు చేపట్టినట్లు వెల్లడించారు. గని కూలడానికి గల కారణాలపై దర్యాప్తు జరుగుతోందని ఆయన స్పష్టం చేశారు.ఆఫ్రికా దేశాల్లో మూడో అతిపెద్ద బంగారు ఉత్పత్తిదారుగా ఉన్న మాలిలో ఇలాంటి ప్రమాదాలు సర్వసాధారణంగా మారిపోయాయి. గతేడాది కూడా ఇదే ప్రాంతంలోని కంగబా జిల్లాలో బంగారు గని కుప్పకూలి.. 70 మందికి పైగా మృత్యువాత పడ్డారు. ఎలాంటి భద్రతా చర్యలను పాటించకుండా అక్రమ మైనింగ్ కు పాల్పడుతుండడంతో ఈ ప్రమాదాలు జరుగుతున్నట్లు తెలుస్తోంది. భవిష్యత్ లో ఇలాంటి ప్రమాదాలు జరగకుండా మైనింగ్ రంగంలో చర్యలు తీసుకోవాల్సి ఉంది. ఈ భారీ ప్రమాదంపై ఆ దేశ గనుల మంత్రిత్వ శాఖ విచారం వ్యక్తం చేసింది.

# తల్లిని చంపిన నేవీ ఉద్యోగి కుమారుడు.. పాపం ఆ మాట చెప్పడంతోనే!

విశాఖపట్నం: విశాఖపట్నంలో నేవీ ఉద్యోగి కుమారుడు తల్లిని దారుణంగా హత్య చేశాడు. కొంతకాలంగా కుమారుడు ఆన్‌లైన్ గేమ్స్‌కు బానిస కావడంతో తల్లి వద్దని వారించింది. ఆమెపై కోపం పెంచుకున్న కుమారుడు తల్లిని దారుణంగా కొట్టి చంపాడు. ఈ ఘటన స్థానికంగా కలకలంరేపింది. ఈ కుటుంబం మల్కాపురం పోలీస్ స్టేషన్ పరిధిలోని కళ్యాణి ఆస్పత్రి సమీపంలో నివాసం ఉంటోంది. ఈ ఘటనపై పోలీసు లు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. విశాఖపట్నంలో దారుణం జరిగింది.. కుమారుడు తల్లిని దారుణంగా హత్య చేయడం కలకలం రేపింది. మల్కాపురం పోలీస్ స్టేషన్ పరిధిలోని కళ్యాణి ఆస్పత్రి సమీపంలోని నేవీ క్వార్టర్స్‌లో ఇండియన్ నేవీ ఉద్యోగి కుటుంబంలో భార్యాభర్తలు, కుమారుడు నివాసం ఉంటున్నారు. కొంతకాలంగా కుమారుడు ఆన్‌లైన్ గేమ్స్‌కు బానిసగా మారడంతో తల్లి ఆల్కా సింగ్ హెచ్చరించారు.. గేమ్స్ ఆడొద్దని వారించారు. తల్లి చెప్పిన మంచి మాటను పట్టించుకోని కుమారుడు ఆమెపై కక్ష పెంచుకున్నాడు.. ఆమెను ఇంట్లోనే దారుణంగా కొట్టి చంపేశాడు. ఈ హత్యపై సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలాన్ని పరిశీలించి మృతదేహాన్ని పోస్ట్‌మార్టమ్ కోసం ఆస్పత్రికి తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

## క్రెడిట్ కార్డుల బిల్లు భారమై నేవీ ఉద్యోగి ఆత్మహత్య



విశాఖపట్నంలో నేవీ ఉద్యోగి ఆత్మహత్య కలకలంరేపింది. జీవీఎంసీ నాల్గోవార్డు పరిధి కాపులుప్పాడ జగనన్న కాలనీలో.. తాను అద్దెకు నివాసం ఉంటున్న ఇంటి గదిలోనే సిరుమళ్ల సంతోష్ ప్రాణాలు తీసుకున్నాడు. గాజువాక సమీపంలోని శ్రీహరిపురానికి చెందిన అచ్చియ్యమ్మ, సూరిబాబులు దోబీ పనులు చేసుకుంటూ ఉపాధి పొందుతున్నారు. వీరి కుమారుడైన సంతోష్‌కు నాలుగేళ్ల క్రితం భీమిలి మండలం ఐఎన్ఎస్ కళింగలో మల్టీ టాస్కింగు స్టాఫ్ (ఎంటీఎస్)గా ఉద్యోగం వచ్చింది. గాజువాక నుంచి రోజూ ఉద్యగానికి వెళ్లేందుకు దూరం కావడంతో సంతోష్ చినవాల్తేరులో ఉండే తన అక్క దివ్య ఇంటి నుంచి బైక్‌పై ఉద్యోగానికి వెళ్లి వచ్చేవాడు.అక్క నివాసం ఉండే ప్రాంతం కూడా దూరం కావడంతో ఐఎన్ఎస్ కళింగకు ఆరు కిలోమీటర్ల దూరంలో ఉండే.. కాపులుప్పాడ వైస్సాఆర్ జగనన్నకాలనీలో తన స్నేహితుడు యశ్వంత్‌తో కలిసి ఓ ఇంటిని అద్దెకు తీసుకున్నాడు.. యశ్వంత్ ప్రైవేట్ ఉద్యోగం చేస్తున్నాడు. వీరిద్దరు అక్కడే ఏడాదిన్నరగా ఉంటున్నారు. గురువారం ఉదయం యశ్వంత్ రూంకి వచ్చేసరికి సంతోష్ ఉరేసుకుని కనిపించాడు. వెంటనే ఈ విషయాన్ని సంతోష్ కుటుంబసభ్యులకు ఫోన్‌చేసి చెప్పాడు. తల్లిదండ్రులు ఘటనా స్థలానికి చేరుకున్నారు.. కుమారుడి ఆత్మహత్యపై ఫిర్యాదు చేశారు. సంతోష్ క్రెడిట్ కార్డులను వినియోగించి దాదాపు రూ.15లక్షల నుంచి 20 లక్షల వరకూ వాడడంతో ఆ వాయిదా లను గడువులో చెల్లించలేకపోయాడని.. ఆ ఒత్తిడితోనే ప్రాణాలు తీసుకున్నట్లు పోలీసులు ప్రాథమికంగా తేల్చారు. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. ఈ ఘటనకు సంబంధించి పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

# విల్లా రాణి అరెస్ట్.. విదేశాలకు పారిపోతుండగా పట్టుకున్న పోలీసులు.. అప్పుడే మరో ట్విస్ట్

హైదరాబాద్: ప్రభుత్వ భూములు కబ్జా చేయడం, అక్రమ నిర్మాణాలు చేపట్టడం, తప్పుడు డాక్యుమెంట్స్‌తో అమాయకులకు అంటగట్టడం.. ఇదీ ఆ లేడీ రియల్టర్ స్టైల్.. అలా.. అక్రమంగా విల్లాలు కట్టి ఏకంగా రూ.300 కోట్ల మోసానికి తెరలేపిన శ్రీలక్ష్మి కన్‌స్ట్రక్షన్స్ యాజమాని గుర్రం విజయలక్ష్మిని దుండిగల్ పోలీసులు ఎట్టకేలకు అరెస్టు చేశారు. అక్రమ లేఅవుట్స్‌తో ప్రజలను మోసంచేసి కోట్ల రూపాయలు దోచేసిన రియల్టర్ గుర్రం విజయలక్ష్మి శంషాబాద్ ఎయిర్‌పోర్ట్ నుంచి విదేశాలకు పారిపోతుండగా దుండిగల్ పోలీసులు అరెస్ట్ చేశారు. అనంతరం కోర్టులో ప్రవేశపెట్టి.. రిమాండ్ కు తరలించారు.. దాంతో, తమకు న్యాయం చేయాలంటూ దుండిగల్ పోలీస్‌స్టేషన్‌కు క్యూకట్టారు బాధితులు.పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. గుర్రం విజయలక్ష్మిపై దుండిగల్ పోలీస్‌స్టేషన్‌లో అనేక కేసులు ఉన్నాయి. నిజాంపేట బాలాజీనగర్‌కు చెందిన గుర్రం విజయలక్ష్మి (48) శ్రీలక్ష్మి కన్‌స్ట్రక్షన్స్, శ్రీలక్ష్మి మార్గన్ కన్‌స్ట్రక్షన్స్ అండ్, భావన జీఎల్‌సీ క్రిబ్స్ పేరుతో నిర్మాణ సంస్థను ప్రారంభించింది. ప్రభుత్వ భూములను కబ్జా చేయడం, అక్రమ నిర్మాణాలు చేపట్టడం, తప్పుడు డాక్యుమెంట్స్‌తో అమాయకులకు అంటగట్టడం.. ప్రశ్నిస్తే బెదిరించడం.. గుర్రం విజయలక్ష్మి మోసాల స్టైల్. ఇలా.. దాదాపు రూ.300 కోట్ల వరకు మోసం చేసింది.లక్ష్మీ శ్రీనివాస్ కన్‌స్ట్రక్షన్స్ పేరుతో దుండిగల్ మల్లంపేటలో విల్లాలు నిర్మించిన గుర్రం విజయలక్ష్మి.. ఎంతోమంది అమాయకులను ముంచేసింది. అయితే, ఆమె ఆటలు హైడ్రా రాకముందు వరకూ సాగాయ్. ఎప్పుడైతే హైడ్రా వచ్చిందో.. గుర్రం విజయలక్ష్మి భూకబ్జాలు, అక్రమాలు ఒక్కొక్కటి బయటపడుతూ వచ్చాయి.. మల్లంపేట సర్వే నెంబర్ 170/3 నుంచి 170/5 వరకు అక్రమ విల్లాలు నిర్మించి ఆర్థిక నేరాలకు పాల్పడింది గుర్రం విజయలక్ష్మి. వీటిపై పెద్దఎత్తున ఫిర్యాదులు రావడంతో విచారణ జరిపిన 11 విల్లాలను కూల్చేసింది హైడ్రా. అప్పట్నుంచి పోలీసుల నుంచి తప్పించుకుని తిరుగుతోంది గుర్రం విజయలక్ష్మి.అయితే.. దుండిగల్ పోలీస్‌స్టేషన్‌లో విజయలక్ష్మిపై 2021-2024 మధ్య 7 కేసులు నమోదయ్యాయని పోలీసులు తెలిపారు. ఈ క్రమంలోనే.. బుధవారం అర్ధరాత్రి విదేశాలకు పారిపోయేందుకు ప్రయత్నించగా.. పాస్‌పోర్టు, వీసా



తనిఖీ సమయంలో లుక్‌అవుట్ నోటీసు ఉన్నట్లు గుర్తించిన ఇమ్మిగ్రేషన్ అధికారులు దుండిగల్ పోలీసులకు సమాచారం ఇచ్చారు. దీంతో పోలీసులు అక్కడికి చేరుకుని అరెస్టు చేశారు.. ఈ క్రమంలో నిందితురాలు గుండెపోట్లు వచ్చినట్లు నటించిందని పోలీసులు తెలిపారు. కాగా.. లేడీ రియల్టర్ పట్టుబడటంతో తమకు న్యాయం చేయాలంటూ పోలీసులను వేడుకుంటున్నారు బాధితులు..

# వారి పదవీ విరమణ వయసు 65 ఏళ్లకు పెంపు.. రేవంత్ సర్కార్ ఉత్తర్వుల జారీ

హైదరాబాద్: తెలంగాణలోని 12 యూనివర్సిటీల్లోని ప్రొఫెసర్లకు రేవంత్ సర్కార్ తీపి కబురు చెప్పింది. వారి పదవీ విరమణ వయస్సను పెంచుతూ నిర్ణయం తీసుకుంది. ప్రస్తుతం 60 ఏళ్లుగా ఉన్న రిటైర్మెంట్ ఏజ్‌ను 65 ఏళ్లకు పెంచింది. ఈ మేరకు గురవారం ఉత్తర్వులు జారీ అయ్యాయి. నేడు ఐదుగురు ప్రొఫెసర్లు రిటైర్మెంట్ కావాల్సి ఉంటగా.. ప్రభుత్వ నిర్ణయంతో వారు మరో ఐదేళ్ల పాటు భోదనా వృత్తిలో కొనసాగనున్నారు. తెలంగాణ ప్రభుత్వం మరో కీలక నిర్ణయం తీసుకుంది. రాష్ట్రంలో ఉన్నత విద్యాశాఖ పరిధిలోని 12 విశ్వవిద్యాలయాల్లోని ఆచార్యులకు గుడ్‌న్యూస్ చెప్పింది. వారి పదవీ విరమణ వయసును పెంచింది. ప్రస్తుతం రిటైర్‌మెంట్ ఏజ్ 60 నుంచి 65కి పెంచుతూ కీలక నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు గురువారం (జనవరి 30)న విద్యాశాఖ కార్యదర్శి యోగితా రాణా జీవో జారీ చేశారు. జనవరి 26న రిపబ్లిక్ డే సందర్భంగా అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీలో జరిగిన కార్యక్రమంలో పాల్గొన్న సీఎం రేవంత్ ప్రొఫెసర్ల పదవీ విరమణ వయస్సును 60 ఏళ్ల నుంచి 65కు పెంచాలన్న యోచన ఉందని చెప్పారు.అంతకు ముందే.. రాష్ట్ర ఉన్నత విద్యామండలి ప్రభుత్వానికి ప్రతిపాదన పంపినట్లు తెలిసింది. ఈ మేరకు సీఎం రేవంత్ ఇటీవల పదవీ విరమణ వయస్సుపై ప్రకటన చేశారు. తాజాగా.. వారి పదవీ విరమణ వయస్సును 60 నుంచి 65 ఏళ్లకు పెంచుతూ ఉత్తర్వులు జారీ చేశారు. కాగా, తెలంగాణ సహా మూడు రాష్ట్రాల్లో వర్సటీ ప్రొఫెసర్ల పదవీ విరమణ వయసు 60 ఏళ్లుగా ఉంది. ఇక విశ్వవిద్యాలయాల్లో పనిచేసే బోధనేతర సిబ్బంది రిటైర్‌మెంట్ వయసును మాత్రం గత బీఆర్ఎస్ ప్రభుత్వం 58 నుంచి 61 ఏళ్లకు పెంచింది. మెడికల్ కాలేజీల్లో ప్రొఫెసర్ల వయస్సును కూడా గత బీఆర్ఎస్ ప్రభుత్వం 65 ఏళ్లకు పెంచింది. రాష్ట వర్సిటీల్లో మాత్రం 60 ఏళ్లుగానే ఉంది.అయితే ప్రతి ఏడాది ప్రొఫెసర్ల ఖాళీలు భారీగా పెరుగుతుండటంతో పాటుగా.. న్యాక్ గ్రేడ్, కేంద్ర ప్రభుత్వం ఇచ్చే చీ×=ఖీ ర్యాంకింగ్‌లో వర్సిటీలు వెనకబడే పరిస్థితి ఉంది. దీంతో ప్రొఫెసర్ల పదవీ విరమణ వయస్సు పెంచాలనే డిమాండ్ గత పదేళ్లుగా కొనసాగుతోంది. ఈ నేపథ్యంలో తాజాగా సీఎం రేవంత్ ప్రభుత్వం వారి రిటైర్మెంట్ ఏజ్‌ను పెంచుతూ ఉత్తర్వులు జారీ చేశారు. ప్రభుత్వ నిర్ణయం పట్ల విశ్వవిద్యాలయాల్లోని ప్రొఫెసర్లు హర్షం వ్యక్తం చేస్తున్నారు. కాగా తెలంగాణ వ్యాప్తంగా ఉన్న 12 విశ్వవిద్యాలయాల్లో నేడు (జనవరి 31) ఐదుగురు ప్రొఫెసర్లు పదవీ విరమణ పొందాల్సి ఉంది. అయితే రిటైర్‌మెంట్ ఏజ్ పెంచుతూ తాజా ఉత్తర్వులతో వారు మరో ఐదేళ్ల పాటు బోధనా వృత్తిలో కొనసాగనున్నారు. వర్సిటీల్లో మొత్తం ప్రొఫెసర్ల మంజూరు పోస్టులు 2,878 కాగా ప్రస్తుతం 2,125 ఖాళీలు ఉన్నట్లు ప్రభుత్వ వర్గాలు వెల్లడించాయి.



రాయల్ జర్నలిజం
ROYAL JOURNLISAM

# బతికుండగానే కన్న తండ్రిని కాలువలో పడేసిన కుమారుడు.. కారణం తెలిసి!



అమరావతి : పల్నాడు జిల్లా ఈపూరు మండలం భద్రుపాలెం దగ్గర దారుణం జరిగింది. ఓ వ్యక్తి .. బతికుండగానే కన్న తండ్రిని కాలువలో పడేసిన ఘటన కలకలం రేపింది. నూజండ్లకు చెందిన వెంకటేశ్వరరావు తన తండ్రి కొండయ్య (85)ను కారులో తీసుకొచ్చి భద్రుపాలెం వంతెనపై నుంచి సాగర్ కాలువలో పడేశాడు. ఈ ఘటన చూసిన స్థానికులు వృద్ధుడిని కాపాడేందుకు ప్రయత్నించినా కుదరలేదు. వృద్ధుడిని కాలువలో పడేసిన తర్వాత పారిపోతున్న కొడుకు వెంకటేశ్వరరావును స్థానికులు పట్టుకొని దాడి చేసి పోలీసులకు అప్పగించారు.పల్నాడు జిల్లాలోల అమానుష ఘటన జరిగింది. ఓ వ్యక్తి కని పెంచిన తండ్రి విషయంలో దారుణంగా ప్రవర్తించాడు. వృద్ధాప్యంలో జాగ్రత్తగా చూసుకోవాల్సిన కుమారుడు తండ్రి పాలిట కాలయముడయ్యాడు.. బతికుండగానే కాల్వలో పడేసి ప్రాణాలు తీశాడు. ఈపూరు మండలం భద్రుపాలెం దగ్గర జరిగిన ఈ ఘటన కలకలం రేపింది. నూజండ్లకు చెందిన గంగినేని కొండయ్య (85)కు పొలం ఉంది.. దానిని అమ్మేసి ఆ డబ్బుల్ని పెద్ద కుమారుడు వెంకటేశ్వరరావుకు ఇచ్చేశాడు. కొండయ్య భార్య శిరోమణితో కలిసి పెద్ద కొడుకు ఇంట్లో మూడేళ్లుగా నివాసం ఉండేవాడు. కొంతకాలం క్రితం కొండయ్య భార్య శిరోమణి చనిపోయారు.కొండయ్య కుమారుడు వెంకటేశ్వరరావుకు ఊరిలో పాలు, కూల్ డ్రింక్స్, సిమెంట్ షాపులు ఉన్నాయి. తండ్రి కొండయ్య వృద్ధాప్యంలోనూ కొడుకు వెంకటేశ్వరరావుకు చేదోడుగా ఉండేవాడు. అయినా సరే కొడుకు, కోడలు కొండయ్యను భారంగా భావించేవారు.. కొంతకాలంగా భార్యాభర్తల మధ్య గొడవలు జరుగుతున్నాయి. వెంకటేశ్వరరావు భార్యతో గురువారం కూడా గొడవపడ్డాడు.. వెంకటేశ్వరరావు ఓ కారు అద్దెకు మాట్లాడుకున్నాడు. తండ్రి కొండయ్యకు మాయ మాటలు చెప్పి కారులో కూర్చోబెట్టుకుని సాగర్ కాల్వ బ్రిడ్జి దగ్గకు వెళ్లిన తర్వాత కిందకు దిగమని చెప్పాడు.కొడుకు వెంకటేశ్వరరావు కారులో నుంచి కిందకు దిగి కొండయ్యను ఒక్కసారిగా పైకెత్తి కాల్వలో పడేశాడు. కొందరు స్థానికులు దూరం నుంచి ఇదంతా చూసి అక్కడికి పరిగెత్తారు. కాల్వలో కొట్టుకుపోతున్న కొండయ్య తనను కాపాడాలంటూ పెద్దగా కేకలు వేశాడు.. కాకపోతే ఆ సమయంలో అక్కడ ఈత వచ్చినవాళ్లు ఎవరూ లేకపోవడంతో అందరూ చూస్తుండగానే ఆ వృద్ధుడు నీటిలో మునిగి ప్రాణాలు కోల్పోయాడు. కొండయ్య కుమారుడు వెంకటేశ్వరరావు కారెక్కి అక్కడి నుంచి పారిపోయేందుకు ప్రయత్నిం చగా.. స్థానికులు అడ్డుకుని చితకబాదారు. పెద్దాయన్ని ఎందుకు కాల్వలో పడేశావని స్థానికులు వెంకటేశ్వరరావును ప్రశ్నించగా.. తన భార్య పోరు పడలేక ఈ దారుణానికి ఒడిగట్టానని చెప్పాడు. అతడ్ని పట్టుకుని స్థానికులు పోలీసు లకు అప్పగించారు.. ఆ తర్వాత కొండయ్య మృతదేహాన్ని కాల్వ నుంచి బయటకు తీసి పోస్టుమార్టానికి తరలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# టీడీపీకి ప్రముఖ వ్యాపారవేత్త భారీ విరాళం.. కళ్లు చెదిరే మొత్తంలో చెక్కు, ఎంతంటే!

అమరావతి : తెలుగుదేశం పార్టీ కార్యకర్తల సంక్షేమ నిధి కోసం భారీ విరాళం అందించారు. జనచైతన్య శ్రేష్ఠ గ్రూప్స్ అధినేత మాదల చైతన్య మంచి మనసుతో విరాళం అందజేశారు. ఉండవల్లి నివాసంలో మంత్రి నారా లోకేష్‌ను మాదల చైతన్య కలిసి చెక్కును అందజేశారు. చైతన్య కార్యకర్తల సంక్షేమ నిధి కోసం రూ.25 లక్షల విరాళం అందించారు. టీడీపీ కార్యకర్తలను అన్ని విధాలుగా ఆదుకుంటున్న ఏకైక పార్టీ అన్నారు. ప్రతిపైసా కార్యకర్తల సంక్షేమానికి దోహదపడుతుంది అన్నారు.తెలుగు దేశం పార్టీ కోసం భారీ విరాళం అందింది. జనచైతన్య శ్రేష్ఠ గ్రూప్స్ అధినేత మాదల చైతన్య రూ.25 లక్షల విరాళం అందజేశారు.. టీడీపీ కార్యకర్తల సంక్షేమ నిధికి ఈ విరాళాన్ని ఇచ్చారు. ఏపీ విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్‌కు.. ఉండవల్లిలోని నివాసంలో చెక్కును అందజేశారు. తెలుగు దేశం పార్టీ కోసం ఇచ్చే ప్రతి పైసా కార్యకర్తల సంక్షేమానికి ఉపయోగపడుతుందనే ఈ మొత్తాన్ని అందజేసినట్టు మాదల చైతన్య తెలిపారు.'తెలుగుదేశం పార్టీ కార్యకర్తల సంక్షేమ నిధి కోసం జనచైతన్య శ్రేష్ఠ గ్రూప్స్ అధినేత మాదల చైతన్య రూ.25 లక్షలు చెక్కును అందజేశారు. కార్యకర్తలను అన్ని విధాలుగా ఆదుకుంటున్న ఏకైక పార్టీ తెలుగుదేశం మాత్రమే. కార్యకర్తల సంక్షేమానికి తన వంతుగా సహాయం చేయడానికి ముందుకు వచ్చిన జనచైతన్య శ్రేష్ఠ గ్రూప్స్ అధినేత మాదల చైతన్య కు అభినందనలు'అంటూ మంత్రి లోకేష్ ట్వీట్ చేశారు.మరోవైపు రాష్టానికి చెందిన, వివిధ సమస్యలతో ఆర్థిక సాయానికి అర్జీలు పెట్టుకున్న బాధితులకు తెలుగు దేశం పార్టీ ఎన్నారై విభాగం అండగా నిలిచింది.. తమకు తోచిన చేయూత ఇచ్చింది. మొత్తం 11 మంది బాధితులకు మొత్తం రూ. 2.50 లక్షల్ని టీడీపీ ఎన్నారై నేత కాట్రగడ్డ హరిచంద్ ఇచ్చారు. మంగళగిరిలోని పార్టీ కేంద్ర కార్యాలయంలో ఈ డబ్బుల్ని మంత్రి కొండపల్లి శ్రీనివాస్, ఎమ్మెల్సీ అశోక్‌బాబు చేతుల బాధితులకు అందజేశారు. మరోవైపు మంత్రి నారా లోకేష్ కీలక ట్వీట్ చేశారు. 'పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల నోటిఫికేషన్ విడుదల అయిన నేపథ్యంలో సంబంధిత జిల్లాల ఇంఛార్జ్ మంత్రులతో సమావేశం అయ్యాను. కృష్ణా మరియు గుంటూరు జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ టిడిపి అభ్యర్థి గా పోటీ చేస్తున్న ఆలపాటి రాజా, తూర్పు గోదావరి - పశ్చిమ గోదావరి జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ టిడిపి అభ్యర్థి గా పోటీ చేస్తున్న పేరాబత్తుల రాజశేఖర్ విజయానికి ఇంఛార్జ్ మంత్రులు పూర్తి బాధ్యత తీసుకోవాలని కోరాను. సాధారణ ఎన్నికలను ఎంత ప్రతిష్ఠాత్మకంగా తీసుకున్నమో పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలను కూడా అంతే సీరియస్‌గా తీసుకోవాలి' అన్నారు.'ప్రతి ఓటరును పార్టీ శ్రేణులు నేరుగా కలవాలి, సోషల్ మీడియా పెద్ద ఎత్తున వినియోగించుకోవాలి, పట్టణ ప్రాంతాల్లో ఉండే పట్టభద్రుల పై ప్రత్యేక దృష్టి పెట్టాలని చెప్పాను.ఏడు నెలల్లోనే రూ.6,33,568 కోట్ల పెట్టుబడులు తీసుకురావడం తద్వారా 4,10,125 మంది యువత రానున్న ఉద్యోగ అవకాశాల గురించి వివరించాలి. ప్రజా ప్రభుత్వం ఏర్పాటైన తరువాత జరుగుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను పట్టభద్రులకు వివరించాలి. ఏడేళ్ల తరువాత ప్రజా ప్రభుత్వం ప్రకటించిన మెగా డిఎస్సీ, ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిలు చెల్లింపులు, ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం, విద్యా వ్యవస్థ లో తీసుకొస్తున్న మార్పులు, ఉన్నత విద్య ను గాడిన పెట్టేందుకు విసీల నియామకం, రిక్రూట్మెంట్, తదితర అంశాల గురించి పెద్ద ఎత్తున ప్రచారం చేయాలని వివరించాను' అన్నారు.

# రాయలసీమవాసులకు తీపికబురు.. నెరవేరబోతున్న ఎన్నో ఏళ్ల కల, కీలక ముందడుగు



అమరావతి : రాయలసీమవాసుల కల నెరవేరబోతోంది.. ఏపీ ప్రభుత్వం కీలక ముందడుగు వేసింది. ఈ మేరకు కర్నూలులో హైకోర్టు బెంచ్ ఏర్పాటు దిశగా అడుగులు పడుతున్నాయి. కర్నూలు జిల్లా కలెక్టర్ పి.రంజిత్‌బాషాకు హైకోర్టు రిజిస్ట్రార్ (విజిలెన్స్) వి.శ్రీనివాస శివరాం ఈ నెల 29 లేఖ రాశారు. అందులో జడ్జిలకు, కోర్టు సిబ్బంది, లాయర్ల కోసం భవనాలు గుర్తించాలని.. ఆ వివరాలను వెంటనే పంపించాలని కోరారు.ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం రాయలసీమకు ఇచ్చిన మరో హామీని నెరవేర్చుతోంది. కర్నూలులో శాశ్వత హైకోర్టు బెంచ్ ఏర్పాటులో కీలక ముందడుగు పడింది. కర్నూలు జిల్లా కలెక్టర్‌కు రంజిత్ బాషాకు హైకోర్టు రిజిస్ట్రార్ (విజిలెన్స్) శ్రీనివాస శివరాం ఈ నెల 29న ఓ లేఖ రాశారు. అందులో కోర్టు కాంప్లెక్స్, కోర్టు గదులు, సిబ్బంది గదులు కావాలని పేర్కొన్నారు. అంతేకాదు 15 మంది న్యాయమూర్తులకు సరిపడా మౌలిక సదుపాయాలు, న్యాయమూర్తులు, కోర్టు సిబ్బందికి నివాస వసతి, న్యాయవాదులకు వసతి సౌకర్యాల పూర్తి సమాచారాన్ని ఈ నెల 30లోపు అత్యవసరంగా భావించి తమ ముందు ఉంచాలన్నారు హైకోర్టు రిజిస్ట్రార్. తాను ఈ వివరాలను హైకోర్టు న్యాయమూర్తుల కమిటీకి అందించాలన్నారు.హైకోర్టు రిజిస్ట్రార్ రాసిన ఈ లేఖపై కర్నూలు కలెక్టర్ రంజిత్ బాషా వెంటనే స్పందించారు. ఆ లేఖలో ప్రస్తావించిన విధంగా వసతుల కోసం.. రోడ్లు, భవనాలశాఖ సూపరింటెండెంట్ ఇంజనీర్, మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్, ఆర్డీవోలకు మరో లేఖ రాశారు. హైకోర్టు రిజిస్ట్రార్ పంపిన లేఖలో ఉన్న విధంగా సౌకర్యాలు కల్పించేందుకు ప్రభుత్వ/ప్రైవేట్ భవనాలను పరిశీలించి తనకు నివేదిక ఇవ్వాలని కోరారు. ఈ ప్రక్రియ ప్రారంభంకావడంతో.. త్వరలోనే హైకోర్టు శాశ్వత బెంచ్‌ను కర్నూలులో ఏర్పాటు చేస్తారనే చర్చ జరుగుతోంది .ఆంధ్రప్రదేశ్ ఎన్నికల ముందు ప్రజాగళం కార్యక్రమంలో.. కర్నూలులో శాశ్వత హైకోర్టు బెంచ్ ఏర్పాటు చేస్తామని కూటమి నేతలు చెప్పారు. ఇప్పుడు ఆ హామీని నెరవేర్చే దిశగా అడుగులుపడుతున్నాయి.. బెంచ్ ఏర్పాటు కోసం కేబినెట్ సమావేశంలో, అసెంబ్లీలో తీర్మానం చేశారు. 'కర్నూలులో హైకోర్టు బెంచ్ ఏర్పాటు ప్రతిపాదనపై అభిప్రాయాలను తెలిపేందుకు కాంపిటెంట్ అథారిటీ (హైకోర్టు న్యాయమూర్తులు-ఫుల్ కోర్ట్) ముందు ఈ వ్యవహారాన్ని ఉంచాలని' గతేడాది అక్టోబరు 28న రాష్ట్ర న్యాయశాఖ కార్యదర్శి (ఎఫ్ఏసీ), హైకోర్టు రిజిస్ట్రార్ జనరల్ (ఆర్‌జీ)కు లేఖ రాశారు. ఈ మేరకు కర్నూలులో శాశ్వత హైకోర్టు బెంచ్ ఏర్పాటుపై.. హైకోర్టు సీనియర్ జడ్జిలతో ఓ కమిటీని సీజే జస్టిస్ ధీరజ్‌సింగ్ ఠాకుర్ ఏర్పాటు చేసిన సంగతి తెలిసిందే. ఈ కమిటీలో జస్టిస్ ఆర్.రఘునందన్‌రావు, జస్టిస్ ఎన్.జయసూర్య, జస్టిస్ బి.కృష్ణమోహన్, జస్టిస్ రవినాథ్ తిల్హరీలు ఉన్నారు. కర్నూలులో హైకోర్టు బెంచ్ ఏర్పాటుకు, జడ్జిలు, అధికారులు, సిబ్బందికి అవసరమైన భవనాల వేటలో ఉన్నారు. అయితే అందుబాటులో ఉన్న కొన్ని భవనాల వివరాలను అధికారులు పంపినట్లు తెలుస్తోంది.2014లో రాష్ట్ర విభజన తర్వాత అమరావతిని రాజధానిగా చేయడంతో.. కర్నూలులో హైకోర్టు ఏర్పాటు చేయాలనే డిమాండ్ తెరపైకి వచ్చింది. అప్పుడు కర్నూలులో హైకోర్టు బెంచ్ ఏర్పాటు చేస్తామని అప్పటి ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. ఆ తర్వాత వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం మూడు రాజధానుల అంశం తెరపైకి తెచ్చింది.. హైకోర్టును కర్నూలులో ఏర్పాటు చేస్తామని చెప్పింది.. కానీ కుదరలేదు. కూటమి ఎన్నికల సమయంలో హైకోర్టు బెంచ్ కర్నూలులో ఏర్పాటు చేస్తామని చెప్పింది. ఆ హామీని నెరవేర్చే దిశగా అడుగులు వేస్తోంది. భవనాలను గుర్తించిన తర్వాత బెంచ్ ఏర్పాటుపై ఏర్పాట్లు మొదలయ్యే అవకాశం ఉంది.

# తిరుమలలో టీటీడీ పాలకమండలి అత్యవసర సమావేశం.. కీలక నిర్ణయాలు

అమరావతి : టీటీడీ పాలకమండలి అత్యవసర సమావేశం అవుతోంది. ఫిబ్రవరి 4న రథసప్తమిని పురస్కరించుకొని భేటీ పాలకమండలి భేటీ అవుతోంది. టీటీడీ చైర్మన్ బీఆర్ నాయుడు ఆధ్వర్యంలో రథసప్తమి ఏర్పాట్లపై సభ్యులు, అధికారులతో క్షేత్రస్థాయి సమీక్ష చేయనున్నారు. టీటీడీ చైర్మన్ బీఆర్ నాయుడు భక్తులకు కల్పించాల్సిన సదుపాయాలు, సౌకర్యాలు పై అధికారులకు పలు సూచనలు చేయనున్నారు.రథసప్తమి నాడు తిరుమల శ్రీవారు ఏడు వాహనాలపై భక్తులకు దర్శనమిస్తారు. తిరుమలలో ఇవాళ టీటీడీ పాలకమండలి సమావేశం జరగనుంది. ఉదయం 11 గంటలకు చైర్మన్ బీఆర్ నాయుడు అధ్యక్షతన అన్నమయ్య భవనములో సమావేశం నిర్వహిస్తున్నారు. ఫిబ్రవరి 4న రథసప్తమి సందర్భంగా సామాన్య భక్తుల ఏర్పాట్లు పై సమీక్ష చేయనున్నారు. ఇటీవల తిరుపతిలో జరిగిన తొక్కిసలాట ఘటనను దృష్టిలో పెట్టుకొని.. టీటీడీ చైర్మన్ భక్తులకు మెరుగైన సదుపాయాలు కల్పనపై అధికారులకు పలు సూచనలు చేయనున్నారు. రథసప్తమి నాడు తిరుమల శ్రీవారు ఏడు వాహనాలపై భక్తులకు దర్శనమివ్వనున్న శ్రీవారు 2 లక్షల మందికిపైగా భక్తులు వస్తారని టీటీడీ అంచనా వేస్తోంది.తిరుమలలో రథసప్తమి ఉండటంతో ఫిబ్రవరి 3 నుంచి 5 వరకు స్లాటెడ్ సర్వదర్శనం టోకెన్ల జారీని రద్దు చేస్తున్నట్లు టీటీడీ ప్రకటించింది. అంతేకాదు ఫిబ్రవరి 4న తిరుమల శ్రీవారి ఆలయంలో పలు ఆర్జిత సేవలు, సిఫార్సు లేఖలపై విఐపీ బ్రేక్ దర్శనాలు, అన్ని ప్రివిలైజ్ దర్శనాలను టీటీడీ రద్దు చేసింది. శ్రీవారి రథసప్తమిలో వినియోగించే సర్వభూపాల వాహనం పటిష్టతను పరిశీలించేందుకు గురువారం టిటిడి అధికారులు ట్రయల్ రన్ నిర్వహించారు. శ్రీ మలయప్పస్వామివారు విహరించే అన్ని వాహనాల్లో సర్వభూపాల వాహనం ఎక్కువ బరువుగా ఉంటుంది. ఈ వాహన సేవలలో సమయంలో వాహనబేరర్లు తీసుకోవాల్సిన జాగ్రత్తలను అధికారులు పరిశీలించారు. ఈ కార్యక్రమంలో టీటీడీ అధికారులు, ఆలయ అర్చకులు పాల్గొన్నారు.



**పురందరదాసు ఆరాధన మహోత్సవాలు ముగింపు**

తిరుమలలో గత మూడురోజులుగా టీటీడీ దాససాహిత్య ప్రాజెక్ట్ ఆధ్వర్యంలో జరుగుతున్న కన్నడ సంగీత పితామహుడు పురందరదాసు ఆరాధన మహోత్సవాలు గురువారంనాడు ఆస్థాన మండపంలో ఘనంగా ముగిశాయి. దాససాహిత్య ప్రాజెక్టు ప్రత్యేకాధికారి శ్రీ ఆనందతీర్థాచార్యులు మాట్లాడుతూ, మానవ జీవన విధానంలో ఎదురయ్యే సమస్యలకు పూర్వజన్మ కర్మ ఫలమే కారణమన్నారు. దీని నుండి బయట పడటానికి మహాత్ములను సందర్శించి వారి మార్గదర్శకంలో భగవంతుడిని సేవించడం ద్వారా మోక్షం పొందవచ్చని వివరించారు. అదేవిధంగా శ్రీ తన జీవితకాలంలో 4.75 లక్షల సంకీర్తనలు రచించడం సాక్షాత్తు నారద స్వరూపులైన శ్రీ పురందరదాసుల వారికే సాధ్యమైందని తెలిపారు. పురందరదాసు కీర్తనలు యావత్తూ లోకోక్తులేనన్నారు. మానవాళికి పురందరదాసు జీవితసారమే ఆదర్శప్రాయమన్నారు.ఈ కార్యక్రమంలో ఆంధ్ర, తెలంగాణ, కర్ణాటక రాష్ట్రాలకు చెందిన వేలాది మంది భజన మండలి సభ్యులు పాల్గొన్నారు.తిరుమలలోని నారాయణగిరి ఉద్యానవనాలు శ్రీ పురందరదాసులవారి కీర్తనలతో మార్మోగాయి. శ్రీ పురందరదాసులవారి ఆరాధన మహోత్సవాలు రెండో రోజుకు చేరుకున్నాయి. ముందుగా శ్రీవారు ఉభయదేవేరులతో కలిసి నారాయణగిరి ఉద్యానవనాలకు వేంచేపు చేశారు. ఈ సందర్భంగా చల్లటి సాయంత్రం వేళ నిర్వహించిన ఊంజల్‌సేవలో దాస సంకీర్తనల గానం భక్తులను మైమరపింపచేసింది. టీటీడీ దాససాహిత్య ప్రాజెక్టు ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఈ కార్యక్రమంలో దాస భక్తులు సామూహికంగా పురందరదాస కృతులను ఆలపించారు.

# ఏపీలో మొరాయిస్తున్న రిజిస్ట్రేషన్ శాఖ సర్వర్లు.. భూముల ధరల పెంపు వేళ ఎగబడుతున్న జనం



అమరావతి : ఏపీలో ఫిబ్రవరి 1వ తేదీ నుంచి భూములకు సంబంధించి కొత్త మార్కెట్ ధరలు అమలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించిన నేపథ్యంలో.. ఈ లోగా రిజిస్ట్రేషన్లు పూర్తి చేసుకోవాలని జనం భావిస్తున్నారు. దీంతో రాష్ట్రవ్యాప్తంగా ఉన్న రిజిస్ట్రేషన్ కార్యాలయలకు జనం పోటెత్తారు. ఈ నేపథ్యంలోనే సర్వర్లలో సమస్య నెలకొని.. రిజిస్ట్రేషన్లు ఆలస్యంగా అవుతున్నాయి. నిత్యం జరిగే రిజిస్ట్రేషన్ల కంటే అధికంగా ఇప్పుడు జనం వస్తున్నారని రిజిస్ట్రేషన్ శాఖ సిబ్బంది చెబుతున్నారు .ఆంధ్రప్రదేశ్‌లోని రిజిస్ట్రేషన్ కార్యాలయాలకు జనం పోటెత్తుతున్నారు. దీంతో భారీగా రద్దీ ఏర్పడుతోంది. ఈ కారణంగా రిజిస్ట్రేషన్ శాఖ సర్వర్లపై భారం పడటంతో అవి మొరాయిస్తున్నాయి. వచ్చే నెల 1వ తేదీ నుంచి ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా కొత్త మార్కెట్ ధరలు అమలు కానుండటంతో.. ఆలోపే రిజిస్ట్రేషన్లు చేసుకోవాలని జనం భావిస్తున్నారు. దీంతో రిజిస్ట్రేషన్ కార్యాలయాలకు రద్దీ పెరగడంతో సీఎఫ్ఎంఎస్ సర్వర్ ఓపెన్ కావడం లేదని జనం చెబుతున్నారు. దీంతో రిజిస్ట్రేషన్ల ప్రక్రియ నిలిచిపోయినట్లు పేర్కొంటున్నారు. అయితే రేపు ఒక్కరోజే సమయం ఉండటంతో.. రేపు కూడా ఇలాంటి పరిస్థితే ఉంటుందని రిజిస్ట్రేషన్ శాఖ అధికారులు అంచనా వేస్తున్నారు .రిజిస్ట్రేషన్ల కార్యాలయాలకు తాకిడి పెరగడంతోనే సీఎఫ్ఎంఎస్ పోర్టల్ ఓపెన్ కాకుండా సర్వర్లు మొరాయిస్తున్నాయని అధికారులు చెబుతున్నారు. గురువారం మధ్యాహ్నం నుంచి ఇదే పరిస్థితి ఉండటంతో రిజిస్ట్రేషన్ కోసం వచ్చిన వారు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. కొద్దిసేపు ఓపెన్ అయి.. మళ్లీ వెంటనే మొరాయిస్తున్నాయని అధికారులు వెల్లడించారు. అధిక మొత్తంలో రిజిస్ట్రేషన్ల కోసం భూముల యజమానులు, కొనుగోలుదారులు రావడంతోనే సర్వర్లు మొరాయి స్తున్నాయని.. రేపు కూడా ఇదే పరిస్థితి ఉండొచ్చని అధికారులు చెబుతున్నారు.ఫిబ్రవరి 1వ తేదీ నుంచి భూముల మార్కెట్ ధరలు పెంచుతున్నట్లు ఇప్పటికే చంద్రబాబు సర్కార్ వెల్లడించింది. అయితే మంగళవారం, బుధవారాల్లో అమావాస్య రావడంతో ఇవాళ.. రాష్ట్రవ్యాప్తంగా రిజిస్ట్రేషన్ శాఖ కార్యాలయాల్లో ఒక్కసారిగా రద్దీ పెరిగింది. గుంటూరు జిల్లా రిజిస్ట్రేషన్ కార్యాలయాల్లో భారీగా భూముల అమ్మకందారులు క్యూ కట్టారు. ఈ నేపథ్యంలోనే ఉదయం నుంచి రిజిస్ట్రేషన్ కార్యాలయాల్లో సర్వర్లు మొరాయి స్తున్నాయని వాపోతున్నారు. అయితే నిత్యం 70 నుంచి 80 రిజిస్ట్రేషన్లు జరిగే కార్యాల యాల్లో.. ఇవాళ 100 నుంచి 150 వరకు పైగా రిజిస్ట్రేషన్లు చేయాల్సి రావటంతో సర్వర్లు డౌన్ అవుతున్నాయని అధికారులు పేర్కొంటున్నారు.ఫిబ్రవరి 1వ తేదీ నుంచి ఏపీలో కొత్త రిజిస్ట్రేషన్ ఛార్జీలు అమల్లోకి రానున్నాయి. గ్రోత్ కారిడార్లలో రిజిస్ట్రేషన్ విలువలు పెంచుతున్నట్లు ఇప్పటికే మంత్రి అనగాని సత్యప్రసాద్ తెలిపారు. ఛార్జీల పెంపు సాధారణంగా 15-20 శాతం మధ్య ఉంటుందని పేర్కొన్నారు. రెవెన్యూ ఆదాయం పెంపు రాష్ట్రాభివృద్ధికి ఉపయోగపడుతుందని వెల్లడించారు. రిజిస్ట్రేషన్ ఛార్జీలను క్రమబద్ధీకరి స్తున్నామని.. కొన్ని చోట్ల ధరలు తగ్గితే.. మరికొన్ని చోట్ల పెరగనున్నట్లు వివరించారు. నాలా పన్ను కూడా రేషనలైజ్ చేస్తున్నామని మంత్రి స్పష్టం చేశారు. ఇక రాజధాని అమరావతి పరిధిలోని 29 గ్రామాల్లో రిజిస్ట్రేషన్ విలువలు పెంచకూడదని ప్రభుత్వం నిర్ణయించిన్నట్లు మంత్రి తెలియజేశారు.

# Freebies could push Delhi to fiscal disaster

Despite repeated warnings from the Supreme Court about the detrimental impact of freebies on free and fair elections, political parties continue to offer themIn the din of blistering campaign in Delhi with the central theme of major political parties being on "freebies" - an acronym for 'something given free of charge' – it may be worthwhile to remind them about two observations made by the Supreme Court (SC). In an order in S Subramaniam Balaji vs the Government of Tamil Nadu & Ors given in July 2013, the SC had observed that the distribution of freebies of any kind influences all people. "It shakes the root of free and fair elections to a large degree." A decade later, hearing a PIL on 'freebies', on January 25, 2022, it observed "This is no doubt a serious issue, budget for freebies is going above the regular Budget". But, all this seems to have fallen on deaf ears. The state elections held since 2022 have witnessed political parties intensely competing with each other to mesmerise voters with a deadly combination of free goods and services and cash assistance. These have played a domineering role in winning elections. In Delhi, the offers have reached their 'NADIR'. The starting point was an announcement by the finance minister Atishi in the budget for 2024-25 reg. The Mukhyamantri Mahila Samman Yojana (MMSY) under which, the Aam Aadmi Party (AAP) government will give Rs 1000 per month to all the women above the age of 18 in the national capital. Meanwhile, the ex-Chief Minister and convener of AAP Arvind Kejriwal promised an increase in income support under the MMSY to Rs 2,100 a month for every woman.AAP has also promised free medical services to all above 60 at all hospitals; financing foreign education for Dalit students; free bus travel for all students; 50 per cent concession on metro fares; life insurance cover of Rs 10 lakh, accident insurance of Rs 5 lakh for all auto-rickshaw drivers and e-rickshaw pullers; wedding aid of Rs 1 lakh for their daughters and free coaching for their children; Rs 18,000 per month for all pujaris and granthis etc.Not to be left behind, the BJP has come up with a package that is far more lucrative. It has promised Rs 2,500 a month to women under Mahila Samridhi Yojana (MSY); Rs 21,000 to pregnant women; LPG cylinders for Rs 500 and free cylinder on Holi and Diwali; a stipend of Rs 1000 a month to SC students pursuing technical and vocational courses; free education for needy students from KG to PG; free travel for students on Delhi Metro; Atal Canteens in Jhuggi Basti clusters providing nutritional meals for Rs 5 only; implementation of Ayushman Bharat scheme and additional cover of Rs 5 lakh for senior citizens. BJP has vowed to continue all existing schemes. The Union Government's standards of financial propriety lay down inter alia that "no authority shall exercise its powers of sanctioning expenditure to pass an order which will be directly or indirectly, to its advantage; and the expenditure from public moneys should not be incurred for the benefit of a particular person or a section of the people unless a claim for the amount could be enforced in a court of law or the expenditure is in pursuance of a recognised policy or custom".The reckless spending of the taxpayer's money on freebies is neither a recognised policy nor is sanctioned in a court of law. It is blatant financial irregularity that amounts to bribing voters using public money solely for gaining advantage in electoral politics. Yet, the parties continue with it. What about the impact on the budget? Look at the BJP offer.The number of women above the age of 18 years in Delhi is around 67 lakh. @Rs 2500 per month under MSY or Rs 30,000 annually to each woman, giving assistance to them all will require Rs 20,100 crore per annum. According to an estimate, there are about 15 lakh pregnant women. @Rs 21,000 per woman, the total outgo comes to Rs 3150 crore annually. As for subsidy on LPG, take consumption of 4 cylinders per household (HH). The cost supply is around Rs 1000 per cylinder, for two cylinders (Holi and Diwali), the subsidy will be Rs 2000 whereas for the other two @ Rs 500 each, the outgo will be Rs 1000 or Rs 3000 per HH. Taking a total of over 82.5 lakh HHs (current Delhi population of 330 lakh divided by 4 being the average HH size), the annual impact would be Rs 2500 crore.Look at free education for needy students from KG to PG. According to the latest data available, around 9.91 per cent of Delhi's population was considered below the poverty line in 2011-12.The current population is 330 lakh, and the poor are 33 lakh. Of this, takes one-third or 11 lakh to be persons in the studying age 4 – 25 years. Taking the average expense of educating a child in India at the bare minimum of Rs. 20,000 per annum, the total expense on "needy students" in the city would be about Rs 2200 crore annually.The additional burden of these four guarantees alone on the Delhi government's budget is Rs 27,950 crore (20,100+3150+2500+2200).Other freebies would bloat this figure by several thousand crore. Already, the finances of the Delhi government are in a precarious state. Against the total expenditure of Rs 76,000 crore during FY 2024-25, the total revenue is estimated at around Rs 58,000 crore.his leads to a fiscal deficit (FD) of Rs 18,000 crore which is 80 per cent higher than the FD for FY 2023-24 at Rs 10,000 crore. The surge in FD is despite a steep reduction of over 30 per cent in capital expenditure from the budget estimate (BE) of Rs 22,000 crore for FY 2023-24 to Rs 15,000 crore for FY 2024-25.The government's current debt is about Rs 40,000 crore. But, this is not all. We also need to add the loans taken by its departments such as Delhi Jal Board (DJB): Rs 70,000 crore and Delhi Transport Corporation (DTC): Rs 10,000 crore as the liability for servicing those debts is vested entirely in the NCT government. This takes the total debt of Delhi to Rs 120,000 crore.The situation has come to such a pass that CM Atishi has approached the Centre seeking a loan of Rs 10,000 crore from the Nati onal Small Savings Fund (NSSF). The precariousness of the state's finances has a lot to do with the freebies which are estimated to cost about Rs 11,000 crore during 2024-25. Add to this at least Rs 30,000 crore being the impact of guarantees given during this election, freebies alone would dent the exchequer by Rs 41,000 crore ann ually.Delhi government could be staring at an FD of close to Rs 50,000 crore. And, its debt would balloon to Rs 150,000 crore. The ball won't stop here.When used to doles, people will want more and more and parties can't say no. When, even a die-hard reformist and fiscal disciplinarian like Modi is forced to give way to freebies (courtesy, of Kejriwal's brand of politics), things will only worsen. What if people stop working (very likely when they get money sitting at home) and taxpayers stop paying taxes (likely when they see their earnings being frittered away in distributing doles to those who don't work)? The National Capital could be staring at fiscal disaster.



# Seed innovation: Key to agricultural growth

Unlocking India's full agricultural potential demands strong policies, industry collaboration and a commitment to technological advancements, especially in seed innovationIndia stands at the cusp of a transformative shift in its agricultural landscape, driven by its growing population, expanding economy, and the mounting challenges posed by climate change. With the Union Budget 2024 allocating Rs 1.52 lakh crore to agriculture, the government's recognition of the sector's importance in ensuring India's economic future is clear. Prime Minister Narendra Modi's vision for agricultural growth focuses on innovation, sustainability, and resilience. For India to realise its agricultural potential by 2025, however, clear policy frameworks and effective industry collaboration are essential.At the core of this transformation is the need for a robust, resilient, and technologically advanced seed sector. As India transitions from a traditional, production-centric agricultural model to one that prioritises farmer welfare and income generation, there is a fundamental opportunity to improve livelihoods and promote sustainable agricultural practices. A critical aspect of India's agricultural future lies in scientific advancements, particularly in the development of genetically modified (GM) crops.Globally, GM crops have proven successful in increasing yields, improving pest resistance, and reducing dependency on chemical inputs. Yet, India has been cautious in adopting GM technology, and a transparent, science-based approach to its regulation could help unlock its potential. A national consensus on the safe deployment of GM crops would support the goal of reducing reliance on imports, especially in essential crops like oilseeds and pulses.The importance of collaboration between the private sector and public institutions such as the Indian Council of Agricultural Research (ICAR) cannot be overstated. Such partnerships drive significant research and development efforts across key crops like oilseeds, cotton, and maize, while also protecting intellectual property rights (IPR) to incentivise further innovation. A strengthened IPR framework could position India as a global leader in agricultural research and technology.Youth involvement is emerging as a critical force for revitalising India's agriculture. The average age of farmers in India is over 50, which highlights the need to encourage younger generations to enter the field. As of 2022, about 30 per cent of India's youth are employed in agriculture, yet a large proportion still view it as a last resort. Programmes targeting youth education and entrepreneurship in agriculture are gaining traction, with initiatives like the National Agriculture Market (eNAM) and various skill development programs helping young farmers access better technologies and market opportunities.Moreover, youth-led startups in agritech are making an impact in areas like precision farming, farm-to-table models, and sustainable agriculture practices, providing innovative solutions to long-standing problems.For example, the 'Agri-Startups' ecosystem is seeing rapid growth, with over 3,100 agritech startups currently operating in India (as of 2023), and an investment influx that has grown by 20 per cent annually. This demonstrates the growing interest among youth to innovate and leadthe agricultural transformation. Furthermore, sectoral integration across the agricultural value chain is becoming more pronounced. India's agricultural ecosystem is complex, with each sector, such as poultry, dairy, horticulture, and rural development, playing a distinct yet interconnected role in the overall growth. The government is focusing on strengthening these individual sectors as part of a holistic approach. The GST framework currently presents challenges for the agricultural sector, particularly about the costs and complexities of compliance for farmers and seed companies.Simplifying the GST system could reduce operational burdens and make agricultural practices more sustainable and profitable. Additionally, targeted tax relief or incentives for Micro, Small, and Medium Enterprises (MSMEs) in agriculture, particularly in seed production, agro-processing, and machinery manufacturing, could support growth and job creation, especially in rural areas.Restoring the 200 per cent income tax deduction for research and development (R&D) expenditure could significantly boost innovation in the seed industry. By reducing the financial pressures associated with R&D, such a policy would incentivise greater investment in developing drought-resistant and higher-yielding crop varieties. This would be particularly important in critical sectors such as oilseeds and pulses, where India faces challenges in achieving self-sufficiency.In addition, a unified national-level registration process for seeds, along with the "One Nation, One License" policy, would simplify operations for seed companies. The current multi-state registration process often leads to inefficiencies and delays, hindering the growth of the industry.A streamlined system would enable companies to operate more efficiently and ensure that high-quality seeds reach farmers promptly, fostering growth and innovation in the sector. Research Linked Incentive (RLI) schemes could further encourage innovation by offering financial incentives for successful R&D outcomes. This would accelerate the development of new seed varieties that are climate-resilient and high-yielding, reinforcing India's position as a leader in global agricultural research. Looking ahead, the future of seed research holds exciting possibilities, particularly in areas like biofortified crops, climate resilience, and hybrid development. Breeding drought-tolerant varieties of rice, oilseeds, and pulses will be essential to ensure food security in an era of unpredictable weather patterns.



# Neravu Scheme: A catalyst for social change

It is a transformative movement dedicated to changing lives through direct action, offering relief and assistance to bring about social and economic changePhilanthropy has always been a driving force behind social progress, bridging gaps and providing succour to those in need. Often, it is the initiative of an individual or an organisation that reaches out to support the underserved. Marginalised sections of society, often ill-equipped to fend for themselves, view such assistance in dire circumstances as a matter of life and death. Across the country, there are numerous examples of individuals and organisations stepping up to aid the needy. In southern India, Mangalore, Karnataka, the MRG Group-a prominent business conglomerate with interests spanning hospitality, real estate and finance-has taken a remarkable step in this direction through its transformative initiative, the “Neravu”.

The Neravu Initiative: A Lifeline for Thousands

Launched in 2019 with an initial allocation of Rs 1.25 crore, the Neravu has grown significantly in scope and impact. It has reached a remarkable milestone, disbursing Rs 6 crore in financial aid to support 3000 families and 60 organisations, benefiting approximately 15000 individuals.The assistance provided-ranging from Rs 10,000 to Rs 1 lakh for individuals and up to Rs 25 lakh for organisations-addresses diverse needs, including medical emergencies, education, sports, and social welfare. What sets the initiative apart is its scale and robust framework, ensuring that aid reaches thousands of households.

The ‘Neravu’ program is underpinned by a rigorous selection process to ensure the most deserving candidates receive support. An impartial committee meticulously reviews applications, prioritising critical medical cases, disabilities, and exceptional achievements in academics and sports. The programme extends beyond Karnataka’s Dakshina Kannada, Udupi, and Shivamogga districts to Kerala’s Kasaragod district, showcasing its inclusive approach.

What is Neravu?

The word Neravu means ‘support’ in Kannada, and this initiative lives up to its name as one of the largest corporate-run financial assistance programs in India. Designed to address the immediate and long-term challenges faced by economically disadvantaged communities, the focus is on:

1.Education: Scholarships ensure access to quality education for underprivileged students.

2.Healthcare: Financial aid covers critical treatments and surgeries for those unable to afford medical expenses.

3.Livelihood Enhancement: Vocational training and resources empower individuals to achieve self-reliance.

Impact of the Neravu Mangalore, a thriving port city known for its cultural diversity and economic activity, has witnessed a profound impact from the “Neravu”.

Educational Opportunities: Many students from low-income families have pursued higher education, thanks to scholarships.



Healthcare Access: Critical medical interventions have been made possible for individuals lacking access to quality healthcare.

Empowerment: Vocational training programmes have enabled women to contribute to their households.

The MRG Group has expanded the reach of the “Neravu”, demonstrating how corporate philanthropy can transcend geographical boundaries.

Empowering Communities Through Philanthropy

The “Neravu” initiative’s impact goes beyond immediate financial relief, fostering self-reliance and community upliftment. Beneficiaries have shared inspiring stories of transformation.For instance, Raj Lakshmi, a graduate from a nearby village and the eldest among her siblings, completed her studies with the Neravu’s support. Now employed as a computer instructor, she supports her family of five. “I could complete my course because of “Neravu”, and today, I am able to earn a living and help my family,” she shares.

Making a Difference

The Neravu exemplifies how corporate initiatives can address pressing issues while fostering inclusive growth. Neravu’s structured approach ensures that aid reaches the right people. In a world grappling with economic disparities, programs like “Neravu” serve as a beacon of hope. By addressing the root causes of poverty and empowering individuals, the initiative has brought tangible change to countless families.Dr K Prakash Shetty, Founder & Chairman MRG Group, the visionary behind this movement, emphasises that philanthropy is not merely about monetary aid but about fostering a culture of self-reliance and social participation. Under his leadership, the MRG Group has blended business success with meaningful social impact, setting a benchmark in corporate social responsibility. The “Neravu” stands as a testament to the transformative power of structured philanthropy. By addressing fundamental challenges and empowering individuals, it inspires a collective commitment to building a more equitable society.


# trumps influence on indian economy

How India’s digital economy could be shaped by his policies Donald Trump, the 45th President of the United States, has left an indelible mark on both American and global politics. While much of the discussion about his policies and influence has focused on traditional industries like trade, defence, and foreign relations, Trump’s impact could extend beyond these sectors — especially to economies like India. As the world’s largest democracy and one of the fastest-growing digital economies, India stands to experience both challenges and opportunities in the wake of Trump’s post-presidency actions and his political stances.Here’s a closer look at how Trump could shape India’s digital economy.Trade Policies and Digital Tariffs - Trump’s “America First” policy introduced a more protectionist approach to trade, focusing on reducing imports and ensuring favourable terms for US companies. India has seen its digital space expand rapidly, particularly with global tech giants and startups. However, if Trump or his political allies push for new tariffs or restrictions on foreign tech investments — or increase scrutiny on digital platforms operating in India — it could complicate business relations. While this may benefit India’s indigenous tech sector and could leverage such scenarios to strengthen local supply chains and reduce dependency on US companies, it will certainly be bad for US India’s bilateral trade. Geopolitical Tensions and Digital Sovereignty Another area where Trump’s impact could be felt is in the realm of digital sovereignty. Trump’s earlier administration frequently took stances against Chinese technology companies. India, too, has followed suit with actions against Chinese apps, and the digital sovereignty debate is likely to continue. Should Trump’s influence result in stronger US-India alliances in the digital space, it could accelerate India’s drive for data privacy regulations, local data storage mandates, and greater control over its digital infrastructure. The US and India will have the opportunity to collaborate on setting global standards for cybersecurity, data protection, and artificial intelligence.If the relationship between the two countries remains strong, it could also lead to joint ventures that power India’s emerging tech ecosystem. US-India Strategic Digital Alliance -Under Trump, the US-India relationship generally saw an uptick in strategic collaboration, especially in defence, technology, and trade. Post-Trump, this alignment could be further amplified. As a leader in traditional and digital technologies, Trump’s legacy of prioritising high-tech industries in the US could create opportunities for Indian companies to collaborate with American firms in research and development.For India, this could mean access to cutting-edge technologies in fields like AI, 5G, quantum computing, and blockchain. Such collaboration could increase India’s digital infrastructure capabilities, making it more competitive in the global market. Promoting E-Commerce Growth -Trump’s policies favoured business growth, especially in the private sector.His approach to deregulation, tax cuts, and incentivising entrepreneurship could be leveraged by Indian businesses, particularly in the e-commerce space. While Donald Trump’s influence on India’s digital economy is not straightforward, his policies, legacy and post-presidency actions could create ripple effects across global digital markets, including India. Whether it’s through tighter immigration restrictions, geopolitical positioning, or shifts in trade relationships, India’s digital economy must remain agile, harnessing both challenges and opportunities. India’s emerging tech scene is robust and well-positioned to adapt to global changes.



రాయల్ జర్నలిజం
ROYAL JOURNLISAM







# సంజూ.. ఈ ఒక్కసారి నా మాట విను: అంబటి రాయుడు



ఇంగ్లండ్‌తో ఐదు టీ20ల సిరీస్‌లో పేలవ ఫామ్‌తో సతమతమవుతున్న టీమిండియా స్టార్ వికెట్ కీపర్ సంజూ శాంసన్, కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్‌లకు మాజీ క్రికెటర్ అంబటి రాయుడు కీలక సలహా ఇచ్చాడు. ఈ ఒక్కసారి తన మాట విని ఆడాలని సూచించాడు. ఇంగ్లండ్‌తో తొలి మూడు టీ20ల్లో ఈ ఇద్దరు బ్యాటర్లు దారుణంగా విఫలమైన విషయం తెలిసిందే.సంజూ శాంసన్ అయితే మూడు మ్యాచ్‌ల్లో ఒకే తరహాలో ఔటయ్యాడు. మూడు టీ20ల్లో 26, 5, 3 పరుగులే చేశాడు. జోఫ్రా ఆర్చర్ బౌలింగ్‌లో షార్ట్ పిచ్ బాల్స్ ఆడలేక వికెట్ పారేసుకున్నాడు. మరోవైపు సూర్య సైతం 0, 12, 14 పరుగులే చేశాడు. ఈ క్రమంలోనే ఈ ఇద్దరి బ్యాటర్లకు రాయుడు విలువైన సలహా ఇచ్చాడు.జోఫ్రా ఆర్చర్ బౌలింగ్‌ను జాగ్రత్తగా ఆడాలని సంజూ శాసంన్‌కు సూచించాడు. అతన్ని వదిలేసి ఇతర బ్యాటర్లపై ఎదురు దాడికి దిగాలని చెప్పాడు. సూర్యకుమార్ యాదవ్.. క్రీజులో సెట్ అవ్వడానికి టైమ్ తీసుకోవాలన్నాడు. సూర్యకు ఇంగ్లండ్ బౌలర్లు తెలివిగా స్లోయర్ బాల్స్ వేస్తున్నాడని చెప్పాడు. 'సంజూ శాంసన్ షార్ట్ బాల్స్‌కు ఔటవ్వడం బలహీనత కాదు. సాంకేతిక లోపం మాత్రమే. ఇలా సంజూ ఔటవ్వాల్సిన అవసరం లేదు. ఒక్క స్పెల్ తన వికెట్‌ను కాపాడుకొని ఇతర బౌలర్లపై ఎదురు దాడికి దిగాలి. ఆర్చర్ బౌలింగ్‌ను ఆచితూచి ఆడి మిగతా బౌలర్లపై షాట్స్ ఆడాలి.

**తెలివిగా బౌలింగ్ చేస్తున్నారు..**

సూర్యకు ఇంగ్లండ్ బౌలర్లు తెలివిగా బౌలింగ్ చేస్తున్నారు. ఏ మాత్రం పేస్ ఇవ్వడం లేదు. ఆ వికెట్‌పై పేస్ బౌన్స్ కూడా లేదు. సూర్యకు వ్యతిరేకంగా ప్రతీ బౌలర్ ప్రణాళికతో బౌలింగ్ చేస్తున్నారు. స్లోయర్ బాల్స్ వేస్తున్నారు. ఎందుకంటే అతను పేస్‌కు వ్యతిరేకంగా అద్భుతమైన షాట్స్ ఆడుతాడు. కాబట్టి సూర్య కాస్త సమయం తీసుకొని ఆడాలి. క్రీజులో కాస్త సమయం కేటాయించడంపై సూర్య ఫోకస్ పెట్టాలి. అలా చేస్తే షాట్స్ అన్ని సునాయసంగా ఆడవచ్చు.

**జరిగి ఆడవద్దు..**

సంజూ శాంసన్ ఆలోచన విధానంలో సమస్య ఉందని నేను అనుకోవడం లేదు. ఇది సాంకేతిక లోపం మాత్రమే. ఎందుకంటే అతను జరిగి షాట్ ఆడాలనుకుంటన్నాడు. అలా జరిగి లెగ్ సైడ్ పుల్ షాట్ ఆడితే చేతులు ఓపెన్ అవ్వవు. అలా ఆడుతున్నప్పుడు బంతి కూడా మనల్ని వెంటాడుతోంది. కాబట్టి లేట్‌గా ఆడే అవకాశాలు ఎక్కువ అవుతాయి. సంజూ లైన్‌లోకి వచ్చి పేస్ ఆడాలి. సంజూ షార్ట్ బాల్స్‌ను బాగా ఆడుతాడు. అతన్ని ఇబ్బంది పెట్టేది షార్ట్ బాల్స్ కాదు.. ఆడే యాంగిల్ మాత్రమే.'అని రాయుడు చెప్పుకొచ్చాడు.

# ప్చ్.. కోహ్లీ క్లీన్ బౌల్డ్.. ఆఫ్‌స్టంప్ గాల్లోకి..



టీమిండియా స్టార్ క్రికెటర్ విరాట్ కోహ్లీ ఎలా ఆడతాడా? బ్యాటింగ్ ఎలా చేస్తాడా? అని ఎంతో ఆసక్తిగా ఎదురుచూసిన అభిమానులకు నిరాశే ఎదురైంది. పుష్కరకాలం తర్వాత దేశవాళీ క్రికెట్ లో పునరాగమనం చేసిన అతడు తీవ్రంగా నిరాశపరిచాడు.రైల్వేస్‌తో జరుగుతోన్న మ్యాచ్‌లో ఢిల్లీ టీమ్ తరఫున బరిలోకి దిగిన విరాట్ కోహ్లీ (6) సింగిల్ డిజిట్‌కే ఔట్ అయ్యాడు.యశ్ ధూల్ ఔట్ అయిన తర్వాత సెకండ్ డౌన్‌లో క్రీజ్‌లోకి వచ్చిన విరాట్ కేవలం 6 పరుగులు చేశాడు. లైన్ అండ్ లెంగ్త్ బాల్ ను ఆడటంలో విఫలమై వికెట్‌ను సమర్పించుకున్నాడు.%రైల్వేస్ జట్టు బౌలర్ సంగ్వాన్ బౌలింగ్‌లో ఆఫ్ స్టంప్ ఎగిరి పడింది. ఫలితంగా కోహ్లీ క్లీన్‌బౌల్డ్ అయ్యాడు. దీంతో విరాట్ అభిమానులకు కోహ్లీ బ్యాటింగ్ చూసే సంబరం కాసేపే దక్కినట్టైంది. ఈ ఔట్ తో.. దేశవాళీ క్రికెట్ బరిలోకి దిగి నిరాశపరిచిన స్టార్ బ్యాటర్ల జాబితాలో కోహ్లీ కూడా చేరిపోయాడు. అంతకుముందు మ్యాచుల్లో రోహిత్ శర్మ, రిషభ్ పంత్, యశస్వి జైస్వాల్ కూడా పరుగులు చేయలేక ఇబ్బంది పడ్డారు. తక్కువ స్కోరుకే వెనుదిరిగారు. ఇక ఇప్పుడు కనీసం కోహ్లీ బ్యాటింగ్‌ను అయినా ఆస్వాదిద్దామనుకున్నారు ఫ్యాన్స్. కానీ ఇది కూడా జరగలేదు.దీంతో ఇక విరాట్‌ను చూసేందుకు వచ్చిన ప్రేక్షకులతో హోరెత్తిన స్టేడియం.. ఒక్కసారిగా మూగబోయింది. అప్పటివరకు కోహ్లీ బ్యాంటింగ్‌కు దిగుతుంటే అభిమానులు నినాదాలతో ఊగిపోయిన మైదానం.. అతడి ఔట్ తో నిరుత్సాహపడిపోయింది. ఇక చేసేదేమిలేక అరుణ్ జెట్లీ స్టేడియానికి వచ్చిన అభిమానులు కూడా తిరిగి ఇంటికి వెళ్లిపోతున్నారు.


# ఎన్టీఆర్‌తో అలియా.. సెట్ చేయండి అంటున్న ఫ్యాన్స్..!

దేవర సినిమా తర్వాత ఎన్టీఆర్ వార్ 2 సినిమా పనుల్లో బిజీగా ఉన్నాడు. బాలీవుడ్ స్టార్ హృతిక్ రోషన్ తో స్క్రీన్ షేర్ చేసుకుంటున్న ఎన్టీఆర్ ఆ సినిమాతో మరోసారి బీ టౌన్ ఆడియన్స్ ని అలరించనున్నాడు. ఐతే ఈ సినిమా తర్వాత ఎన్టీఆర్ ప్రశాంత్ నీల్ డైరెక్షన్ లో సినిమా చేస్తున్నాడు. ఈ సినిమాలో హీరోయిన్ గా ఎవరిని తీసుకుంటారు అన్నది ఇంకా తెలియలేదు. వార్ 2 లో అయితే కియరా అద్వాని హీరోయిన్ గా నటిస్తుంది.వార్ 2 తర్వాత ఎన్టీఆర్ ప్రశాంత్ నీల్ కామో హీరోయిన్ వేట కొనసాగుతుంది. ఇదిలా ఉంటే ఎన్టీఆర్ తో అలియా భట్ ఈమధ్యనే ఒక జెవెలరీ యాడ్ చేసింది. ఆ యాడ్ చూసిన ఫ్యాన్స్ ఈ కాంబోలో సినిమా వస్తే బాగుంటుందని అనుకుంటున్నారు. ఆల్రెడీ %===% తో అలియా భట్ ఎన్టీఆర్ కలిసి స్క్రీన్ షేర్ చేసుకున్నారు. ఐతే అందులో అలియా భట్ సీతారామరాజు అంటే రాం చరణ్ కి జతగా నటించింది. ఐతే ఇప్పుడు ఎన్టీఆర్ తో అలియా సినిమా సెట్ చేస్తే బాగుంటుందని అంటున్నారు.వార్ 2 తర్వాత ప్రశాంత్ నీల్ సినిమా ఆ తర్వాత మరో బాలీవుడ్ డైరెక్టర్ తో ఎన్టీఆర్ సినిమా ఉంటుందని తెలుస్తుంది. ఐతే ఎవరో ఒకరు ఎన్టీఆర్ అలియా భట్ కాంబో సెట్ చేస్తే చూసేందుకు చాలా చూడముచ్చటగా ఉంటుందని అంటున్నారు. ఎన్టీఆర్ తో నటించేందుకు అలియా కూడా చాలా ఆసక్తి కనబరుస్తుంది. ఇప్పటికే దేవర లో జాన్వి కపూర్ చేసింది. నెక్ట్ వార్ 2 లో కియరా కూడా కనిపిస్తుంది. అలియాతో పాటు మిగతా బాలీవుడ్ హీరోయిన్స్ తో కూడా ఎన్టీఆర్ జత కడితే చూడాలని ఉందని అంటున్నారు ఫ్యాన్స్.ప్రశాంత్ నీల్ సినిమాలో కథానాయిక ఎవరన్నది ఇంకా రివీల్ చేయలేదు. ఎన్టీఆర్ సినిమా అంటే ఇప్పుడు పాన్ ఇండియా లెవెల్ లో హంగామా మొదలవుతుంది. దేవర సినిమా కూడా ఫ్యాన్స్ కి మంచి ట్రీట్ ఇచ్చింది. త్వరలో దేవర 2 కూడా ఉంటుందని తెలుస్తుంది. ట్రిపుల్ ఆర్, దేవర రెండు సినిమాలతో నేషనల్ లెవెల్ లో సూపర్ పాపులారిటీ తెచ్చుకున్న ఎన్టీఆర్ ఇక మీదట రాబోయే సినిమాలతో కూడా భారీ ప్లానింగ్ తో వెళ్తున్నాడు.



# మల్టీస్టారర్ కోసం నేషనల్ క్రష్‌ని దించుతున్నాడా?

ఇప్పటికే నేషనల్ క్రష్ రష్మిక మందన్నా పాన్ ఇండియాలో సంచలన బ్యూటీగా మారిపోయింది. పుష్ప-2 విజయం తో పాన్ ఇండియాలో ఆమె రేంజ్ అంతకంతకు రెట్టింపు అయింది. కొన్నాళ్ల పాటు రష్మిక కెరీర్ కి ఎలాంటి ఢోకా లేదు. జీవితం నల్లేరు మీద నడకలా సాగిపోతుంది. వద్దన్నా అవకాశాలు వస్తూనే ఉంటాయి. రష్మిక సైతం తాను ఏమాత్రం ఊహించని ఫేజ్ కి వెళ్లిపోయింది. స్టార్ హీరోలే ఆమె కోసం ఎదురు చూసే రోజులు వచ్చినా ఆశ్చర్యపోవాల్సిన పనిలేదు.బెంగుళూరు నుంచి ఓ నటి ఇంతగా సంచలనం అవ్వడం అన్నది ఇదే తొలిసారి. ప్రస్తుతం రష్మిక చేతిలో చాలా ప్రాజెక్ట్ లున్నాయి. ఈ నేపథ్యంలో అమ్మడు అట్లీ ప్రాజెక్ట్ లోనూ భాగమయ్యే అవకాశం కనిపిస్తోంది. జవాన్ తర్వాత అట్లీ బాలీవుడ్-కోలీవుడ్ లో భారీ మల్టీస్టారర్ కు రంగం సిద్ధం చేస్తున్నాడు. హిందీ నుంచి సల్మాన్ ఖాన్ హీరోగా తీసుకుంటున్నాడు. అలాగే కోలీవుడ్ నుంచి రజనీకాంత్ గానీ, కమల్ హాసన్ గానీ తీసుకుని భారీ మల్టీస్టారర్ చేయాలని చూస్తున్నాడు.ఇప్పటికే స్టోరీ సిద్ధమైంది. బాలీవుడ్ నుంచి దాదాపు సల్మాన్ ఖాన్ ఫైనల్ అయినట్లే. కోలీవుడ్ హీరో విషయంలో ఇంకా తర్జన భర్జన నడుస్తోంది. ఈనేపథ్యంలో ఇదే ప్రాజెక్ట్ లో రష్మిక మందన్నాని ఓ హీరోయిన్ గా తీసుకోవాల నుకుంటున్నాడుట. ఇటీవలే అట్లీ స్టోరీ వినిపించాడుట. నచ్చడంతో రష్మిక కూడా గ్రీన్ సిగ్నెల్ ఇచ్చిందని సమాచారం. ఇలాంటి సమయంలో రష్మిక మల్టీస్టారర్ లో భాగమైతే ఆమె క్రేజ్ ఇంకా రెట్టింపు అవుతుంది.ఇప్పటికే రష్మిక హీరోయిన్ గా సల్మాన్ ఖాన్ తో కలిసి సికిందర్ చిత్రంలో నటిస్తోన్న సంగతి తెలిసిందే. సీనియర్ హీరోతో అమ్మడు కొన్ని రొమాంటిక్ సన్నివేశాల్లోనూ నటిస్తుందనే ప్రచారం ఉంది. తాజాగా మరోసారి అదే హీరో మల్టీ స్టారర్ లో ఛాన్స్ రావడం అంటే గొప్ప విషయమే. అట్లీ సినిమాల్లో హీరోయిన్ల పాత్రకు మంచి స్కోప్ ఉంటుంది. పెర్ఫార్మెన్స్ కి ఛాన్స్ ఉంటుంది. అలాంటి అవకాశాన్ని రష్మిక ఎందుకు వదులుకుంటుంది.



# సిద్దార్ధ్ కొత్త పల్లవి పేస్ట్ అయిపోతుంది బాస్!



సిద్దార్థ్ కెరీర్ కొంత కాలంగా ఆశించిన విధంగా సాగిన సంగతి తెలిసిందే. ఆయన ఏ సినిమా చేసిన ఆదరణకు నోచుకోలేదు. ఆ మధ్య చిన్నా అనే సినిమాతో ప్రేక్షకుల ముందుకొచ్చి ప్రశంసలు అందుకున్నాడు. అంతకు ముందు..ఆ తర్వాత చేసిన సినిమాలేవి ఆశించిన ఫలితాలు సాధించలేదు. దీంతో సిద్దార్ద్ తన బాధని వివిధ సందర్భంల్లో బయట పెట్టే ప్రయత్నం చేసాడు. ఇండస్ట్రీ సహా ఆడియన్స్ పై కూడా నిప్పులు చెరిగిన సందర్భాలు ఉన్నాయి.అలాగే ఇతర హీరోల సినిమా విజయాలపై..వాటి కలెక్షన్లపై పరోక్షంగా సెటైర్లు సైతం గుప్పించే ప్రయత్నాలు సైతం చేసాడు. కమర్శియల్ సినిమాల్లో నటించే అవకాశం వచ్చినా? తాను ఆ ఛాన్స్ తీసుకోలేదని సమాజానికి సందేశాన్నిచ్చే సినిమాలు, చైతన్య పరిచే సినిమాలు మాత్రమే చేస్తానని ఈ మధ్య కొత్త పల్లవి అందుకున్నాడు. హీరోయి న్లతో అసభ్య, అభ్యంతరక సన్నివేశాలున్న సినిమా అవకాశాలు వచ్చినా? వదులుకున్నానని..అలాంటి సినిమాల వల్ల సమాజాని ఉపయోగం ఏంటనే? ధోరణిలో మాట్లాడాడు.తానొక్కడే ఉత్తముడిని అన్నట్లు వ్యాఖ్యానించి నెటిజనులకు అడ్డంగా దొరికిపోయాడు. దీంతో సిద్దార్ద్ కి హిపోక్రసీ అంటూ నెట్టింట కౌంటర్ ఎటాక్ మొదలైంది. సిద్దార్థ్ నటించిన పాత సినిమాలు తీసి అందులో హీరోయిన్లతో అతగాడి రొమాంటిక్ యాంగిల్ ని బయట పెడుతూ రకరకల పోస్టులు పెడుతున్నారు. కెరీర్ ఆరంభంలో సిద్దార్ద్ రొమాటింక్ హీరో అనే ట్యాగ్ ని సొంతం చేసుకున్నాడు. ముఖ్యంగా 'ఆట' సినిమాలో ఇలియానతో సిద్దార్ద్ రొమాంటిక్ యాంగిల్ ఇప్పుడు హైలైట్ అవుతుంది.ఇలియానా నడుంపై సిద్దార్ద్ చేతులు వేయడం...పాటల్లో ఇబ్బందికర భంగిమలో అభినయించిన తీరు చూసి! ఇతను సిద్దార్దే కదా? అని నెటిజనులు గుర్తు చేస్తున్నారు. సిద్దార్థ్ తాజా వ్యాఖ్యలకు రొమాంటిక్ సన్నివేశాల్ని జత చేసి ట్రోల్ చేస్తున్నారు. గృహం, నువ్వొస్తానంటే నొనద్దాంటానాలాంటి చిత్రాల్లో సిద్దార్ద్ రొమాంటిక్ సన్నివేశాల్ని తీసి ఏకేస్తున్నారు. సిద్దార్థ్ గతం మర్చిపోయాడని..అందుకే ఇలా గుర్తు చేస్తున్నామని పోస్టులు పెడుతున్నారు.

EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY CHALLA SRIKANTH, PRINTED AT SRINIVASA PRINTERS D.NO 7-4-5, NEAR RAMALAYAM TEMPLE, BAPATLA WEST,(U) VILLAGE, BAPATLA -522101, GUNTUR DISTRICT, ANDHRA PRADESH, PUBLISHED AT D.NO 7-4-5, NEAR RAMALAYAM TEMPLE, BAPATLA -522101 GUNTUR DISTRICT, ANDHRA PRADESH,
EDITOR : CHALLA SRIKANTH, RNI : APBIL / 2023 / 86665, CELL: 6281086394 , EMIL SRIKANTH9550389070@GMAIL.COM